


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499


GST No.37ACDFM5465G1Z1


**243 సరిపోలె -ముంబైపై సన్‌రైజర్స్ భారీ విజయం**




సంపుటి : 14 | సంచిక : 120 | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 30-04-2026 | పేజీలు :12 | వెల :03/-


# సీఎం చంద్రబాబు విందు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డును అందుకున్నారు. ఈ నేపథ్యంలో కేబినెట్ మంత్రులు, ప్రభుత్వంలోని పలు శాఖల కార్యదర్శులు, వివిధ విభాగాల అధిపతుల(హెచ్ఓడీ)కు సీఎం చంద్రబాబు విందు ఇవ్వనున్నారు. గురువారం (ఏప్రిల్ 30వ తేదీ) రాత్రి సీఆర్డీఏ కార్యాలయంలో వీరందరికి సీఎం చంద్రబాబు విందు ఇవ్వనున్నారు. తనకు వచ్చిన ఈ అవార్డు రాష్ట్రానికి, ప్రభుత్వానికి వచ్చిన గుర్తింపు అని సీఎం చంద్రబాబు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. టీమ్ ఏపీ స్పిరిట్‌తో పని చేయడం వల్లే.. అందరి సహకారం, భాగస్వామ్యంతో ఈ అవార్డు వచ్చిందని సీఎం చంద్రబాబు వివరించారు.

## మమత కోటలో బీజేపీ పాగా



కోల్‌కతా: పశ్చిమబెంగాల్ ప్రజలు మార్పు కోరుతూ ఓటేశారా? టీఎంసీ హవాకు ఈసారి గండి పడి, బీజేపీ విజయం సాధించనుందా? పలు ఎగ్జిట్ పోల్స్ అవుననే చెబుతున్నాయి. చాణక్య స్ట్రాటజీస్, మ్యాట్రిజ్, ప్రజాపోల్, పోల్ డైరీ వంటి ఎగ్జిట్‌పోల్స్ బీజేపీకి పట్టం కట్టాయి. పీపుల్స్ పల్స్, జన్‌మత్ పోల్స్, బీకాన్ ఆర్గనైజేషన్ వంటి సంస్థలు టీఎంసీ విజయం సాధిస్తుందని జోస్యం చెప్పాయి. నువ్వా-నేనా అన్ని రీతిలో టీఎంసీ-బీజేపీ మధ్య పోటీ ఉందని జేవీసీ ఎగ్జిట్ పోల్ అంచనా వేసింది.

## ఏఐతో మన ఉనికికే ముప్పు



ఓపెన్ ఏఐపై టెక్ ఆంత్ర ప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసులో మంగళవారం విచారణ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏఐపై మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐతో మానవాళికి ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు. ఓపెన్ ఏఐ సంస్థపై టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ వేసిన కేసుకు సంబంధించి మంగళవారం అమెరికా కోర్టులో విచారణ ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా ఉత్కంఠ రేపుతున్న ఈ కేసులో తొలి రోజు విచారణకు హాజరైన మస్క్ ఓపెన్ ఏఐ సంస్థపై పలు ఆరోపణలు చేశారు. లాభాపేక్ష రహితంగా ఉంటామంటూ సంస్థ ఏర్పాటైన తొలినాళ్లల్లో తనకు ఇచ్చిన మాటను తప్పారని ఆరోపించారు. సంస్థ ప్రస్తుతం ధనార్జనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని అన్నారు.

## టీడీపీకి గల్లీ పాలిటిక్స్ తెలుసు -లోకేశ్



అమరావతి, ఏప్రిల్ 29: తెలుగుదేశం పార్టీకి గల్లీ పాలిటిక్స్ తెలుసు.. ఢిల్లీ పాలిటిక్స్ తెలుసునని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ఎజెండగా ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. తెలుగువారికి గౌరవం తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు.

## ముగిసిన బెంగాల్ ఎన్నికలు



తొలిదశతో (93.19 శాతం ) పోటీ పడుతూ ఈ దశలో కూడా భారీగా 91.66 శాతం నమోదైంది. రెండు దశల్లో కలిపి 92.47 శాతం పోలింగ్ జరిగిందని రెండో దశలో 91.66 శాతం పోలింగ్.నాలుగోసారీ అధికారం మాదే: తృణమూల్ పశ్చిమ బెంగాల్‌లో బుధవారం రెండో దశ పోలింగ్‌తో ఎన్నికలు ముగిశాయి. తొలిదశతుఖ (93.19) పోటీ పడుతూ రెండు దశల్లో కలిపి 92.47 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల సంఘం ప్రకటించింది.

## మనది వికాసం -వైసీపీది విధ్వంసం



గొడ్డలి పార్టీ చేస్తున్న విధ్వంసాన్ని అనునిత్యం ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలక, ఇప్పుడు కూడా కుట్రలు చేస్తున్నారని. నేను, పవన్ కల్యాణ్ చక్కగా ఉంటున్నాం. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల నేతలు, కార్యకర్తలు కూడా ఇదే మాదిరి ఉండాలి. బీజేపీని కూడా సమన్వయం చేసుకుని వెళ్లాలి. రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య ఎడం లేదు. మున్ముందు కూడా రాకూడదు. మంత్రులు, ఎమ్మెల్యేలు సహా గ్రామస్థాయి కార్యకర్తలు దీన్ని గుర్తు పెట్టుకోవాలి. నేతలు, కార్యకర్తలు అతిగా ప్రవర్తిస్తే ప్రజలు హర్షించరు. గత పాలకుల గర్వాన్ని, అహంకారాన్ని చూశాం. వాటి వల్లే ప్రజలు ఆ పార్టీకి బుద్ధి చెప్పారు. బూతులు, వివాదాలు, దాడులు, గొడవలు సెటిల్మెంట్లకు మనం దూరంగా ఉందాం. ఫ్లెక్సీల దగ్గర, ఫొటోల దగ్గర, కుర్చీల దగ్గర గొడవలొద్దు. ఇగోలకు పోవద్దు.

## మండుతున్న ఎండలు



రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. పలు జిల్లాల్లో బుధవారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో అత్యధికంగా 46 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి. వడదెబ్బకు పదో తరగతి విద్యార్థి సహా నలుగురి మృతి,రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. పలు జిల్లాల్లో బుధవారం అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు. నిర్మల్ జిల్లా దస్తురాబాద్‌లో అత్యధికంగా 46 డిగ్రీల గరిష్టానికి చేరుకున్నాయి.

## ఢిల్లీ హైకోర్టులో అశ్లీల దృశ్యాల కలకలం

**నిలిచిపోయిన కోర్టు కార్యకలాపాలు**



న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: నేటి కాలంలో సాంకేతికత ఎంత ఉపయోగపడుతుందో, అదే స్థాయిలో దుర్వినియోగం అవుతుందనేందుకు తాజా ఉదాహరణ ఢిల్లీ హైకోర్టులో చోటుచేసుకుంది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ముందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణ జరుగుతుండగా ఒక వికృత ఘటన వెలుగు చూసింది. వర్చువల్ విచారణ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఒక ఆగంతకుడు అశ్లీల వీడియోను ప్లే చేయడంతో కోర్టు కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగింది. అసలేం జరిగింది ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తేజాస్ కారియాలతో కూడిన డివిజన్ బెంచ్ తన విచారణలను కొనసాగిస్తోంది.

## తుమ్మిడిహెట్టి 150 మీటర్లు



తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మహారాష్ట్రలో ముంపు లేకుండా బ్యారేజీ నిర్మాణం తుమ్మిడిహెట్టి బ్యారేజీని 150 మీటర్ల ఎత్తుతో నిర్మించడానికి వీలుగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. 152 మీటర్ల ఎత్తుతో కడితే మహారాష్ట్రలో ముంపు ఉంటుందని, మధ్యేమార్గంగా 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే ఆ ముంపు ఉండదని అధికారులు సీఎంకు తెలిపారు. పైగా, 100 టీఎంసీల గోదావరి జలాలను గ్రావిటీతో శ్రీపాద ఎల్లంపల్లికి తరలించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ బ్యారేజీకి అనుమతి సాధించేందుకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి నుంచి సహకారం తీసుకోవాలన్నారు. ఇందుకోసం కిషన్‌రెడ్డికి లేఖ ఇవ్వాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సూచించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్చార్డీలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి ఉత్తమ్, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, నిపుణులతో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

## ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే



**అమరావతి, ఏప్రిల్ 29**

ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి అమలు చేయాలి ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పకూడదు. కర్నూలు జిల్లాలో వేగంగా డ్రోన్ సిటీ పనులు. సీసీ కెమెరాలతో నేర నియంత్రణ చర్యలు. ప్రైవేటు వ్యక్తుల సీసీ కెమెరాలూ ఆర్టీజీఎస్‌కు అనుసంధానం. డీజిల్, పెట్రోల్‌పై ప్రభుత్వ చర్యలతో మళ్లీ సాధారణ స్థితి. ఆర్టీజీ సమీక్షలో సీఎం చంద్రబాబు వెల్లడి. ఈ ఏడాది డిసెంబరు నాటికి ప్రభుత్వ సేవలన్నీ ఆన్‌లైన్‌లోనే చేపట్టాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## కేరళం ఎగ్జిట్ పోల్స్ -యుడిఎఫ్ ముందంజ

**కేరళం, ఏప్రిల్ 29 :**



కేరళం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో వెలువడిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. తాజా ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి స్పష్టమైన ఆధిక్యతను కనబరుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో వివిధ సంస్థలు కేరళం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎగ్జిట్ పోల్స్ అంచనాలు వెలువరిస్తున్నాయి. విడుదల చేసిన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. ఐదేళ్లకోసారి అధికారం మారే సాంప్రదాయాన్ని గత ఎన్నికల్లో ఎల్డిఎఫ్ బ్రేక్ చేసినప్పటికీ, ఈసారి అంచనాలు మళ్లీ పాత పంథానే సూచిస్తున్నాయి. తాజా ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం, కాంగ్రెస్ నేతృత్వంలోని కూటమి స్పష్టమైన ఆధిక్యతను కనబరుస్తోంది.

## జనగణనలో విశ్వబ్రాహ్మణులంతా ఒక్కటి కావాలి: ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



దేశ చరిత్రకు సజీవ సాక్ష్యాలుగా నిలిచిన విశ్వబ్రాహ్మణులు, ప్రస్తుత జనగణన ప్రక్రియలో తమ ఉనికిని చాటుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పిలుపునిచ్చారు. బుధవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వబ్రాహ్మణ సోదర, సోదరీమణులకు కీలక సూచనలు చేశారు. కులం కాలమ్‌లో 'విశ్వబ్రాహ్మణ బిసి-బి' అని నమోదు చేయండి చారిత్రాత్మకమైన జనగణన 2026 ప్రక్రియ ప్రారంభమైందని, దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ముఖ్యంగా కుల గణన సమయంలో పంచ వృత్తుల వారందరూ తమ కులాన్ని "విశ్వబ్రాహ్మణ బిసి-బి "గానే నమోదు చేయించుకోవాలని స్పష్టం చేశారు. సమాచారం నమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వ పథకాలు ఆగిపోతాయన్న అపోహలు వద్దని, ఇది మన జాతి భవిష్యత్తుకు ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు. రెండు దశల్లో జనగణన మొదటి దశ: ఇండ్ల సర్వే ఏప్రిల్ 16 నుండి 30వ తేదీ వరకు జరుగుతుంది. నమోదు విధానం: ప్రజలు స్వయంగా పోర్టల్ ద్వారా గానీ, లేదా ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ల ద్వారా గానీ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ ప్రచార కార్యక్రమాన్ని కార్పొరేషన్ డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ మరియు మండల కమిటీ నాయకులు బాధ్యతగా తీసుకోవాలని ఆమె కోరారు. ప్రతి విశ్వబ్రాహ్మణ కుటుంబానికి ఈ విషయం చేరేలా వివరించి, మన జాతి ఐక్యతను చాటాలని కమ్మరి పార్వతమ్మ ఆకాంక్షించారు.

## వేసవిలోనే చోరీలు అధికం జర జాగ్రత్త -పోలీసులు కీలక సూచనలు

**పాణ్యం ఏప్రిల్ 29 పల్లె వెలుగు :**





వేసవికాలం వచ్చిందంటే కొంచెం అప్రమత్తంగా ఉండాల్సిందే.ఎందుకంటే దొంగతనాలకు ఇదొక సీజన్ లాంటిదని చెప్పవచ్చు.వేసవిలోనే వివాహాలు,సమ్మర్ ట్రిప్ వంటివి ఉంటాయి.ఇది దొంగలకు అనువైన అవకాశం.అయితే ఈ సీజన్‌లో జర జాగ్రత్తగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. పోలీసుల సూచనలు రాత్రి వేళల్లో ఇంటి కిటికీలను మూసివేయాలి. వాటికి ఉన్న బోల్టులు సక్రమంగా ఉన్నాయా లేదా అనేది ఎప్పటికప్పుడు చూసుకోవాలి. దుస్తుల్లో డబ్బులు పెట్టి కిటికీలకు, తలుపులకు తగిలించవద్దు.అలా చేస్తే కిటికీల గుండా దొంగలు దుస్తుల్లో ఉన్న డబ్బులను దొంగిలించే ప్రమాదం ఉంటుంది. ఆరు బయట,మిద్దెలపై నిద్రించే వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. ఇంటికి ఒకటికి రెండు తాళాలు వేసుకోవాలి. బంగారు ఆభరణాలు ధరించి ఆరుబయట నిద్రించ వద్దు. ఇంట్లో పడుకున్నా కిటికీలు తెరిచి ఉండే వైపు పడుకోకూడదు. వీలైతే ఇంటి ఆవరణలో పెంపుడు కుక్కలను కట్టేయాలి. ఇంట్లో ఏదైనా శబ్దం, అలికిడి వినిపించినా వెంటనే అప్రమత్తమవ్వాలి. అలసత్వం ప్రదర్శించవద్దు. ఊరికి వెళ్లే సందర్భంలో అనుమానాస్పద వాహనాల్లో ప్రయణించవద్దు దూర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నంబర్లను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలుపాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వస్తే వారి వివరాలు తెలుసుకొని నమోదు చేసుకోవడం మంచిది. అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి. ఇంట్లోని బంగారు నగలు, నగదును బ్యాంక్ లాకర్లలో భద్రపరుచుకోవడం ఉత్తమం. పోలీస్ స్టేషన్ ఫోన్ నంబర్ తమ వద్ద ఉంచుకోవడం మంచిది. చోరీల నియంత్రణకు చర్యలు. వేసవిలో చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. వీధుల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలుపాలి.వారిని అదుపులోకి తీసుకొని విచారించడం వల్ల దొంగల బారి నుంచి కాపాడే అవకాశం ఉంటుంది.ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించవచ్చు. పాణ్యం పోలీస్ స్టేషన్ సీఐ కిరణ్ కుమార్ రెడ్డి 9121101095,ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి 9121101096 నంబర్‌లకు మెసేజ్, వాట్సప్ లేదా నేరుగా ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి.

## నంద్యాల జిల్లా పట్టణ కేంద్రంలో అర్ధరాత్రి ఆకస్మిక తఖీలు చేసిన జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్





**అసాంఘిక ,చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణే లక్ష్యం.**

**నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గస్తీ నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ జిల్లా పట్టణ కేంద్రంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టడం జరిగింది.(నంద్యాల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా అర్ధరాత్రి పట్టణంలోని బొమ్మలసత్రం,రైల్వే స్టేషన్, నూనెపల్లి, సాయిబాబా నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో,హరిజనవాడ రైల్వే ట్రాక్, ఆటోనగర్ మొదలగు ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలన: అర్ధరాత్రి వేళలో పట్టణంలోని ప్రధాన కూడళ్లు, అనుమానిత ప్రాంతాలు మరియు శివారు ప్రాంతాలను ఎస్పీ స్వయంగా సందర్శించి భద్రతా పరిస్థితులను సమీక్షించారు. చట్టవ్యతిరేక, అసాంఘిక పనులకు పాల్పడే వారిపై మరియు మాదకద్రవ్యాల పై నిఘా ఉంచుతూ రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. నేరాల నియంత్రణలో భాగంగా విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి భయం లేకుండా పోలీసులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ రక్షణ కల్పించాలని అధికారులను ఆదేశించారు. సిబ్బందికి దిశానిర్దేశం: విధుల్లో అలసత్వం వహించకూడదని, గస్తీని మరింత ముమ్మరం చేయాలని, క్షేత్రస్థాయిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గల వారి కదలికలపై తనిఖీలు నిర్వహించాలని, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటుచేసిన పాయింట్ లలో సంతకాలు చేయడంతో పాటు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ గస్తి నిర్వహించాలని అధికారులకు మరియు పోలీస్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టబోమని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

## నేడే పది ఫలితాలు ఎంఈఓలు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్





గడివేముల : పదో తరగతి పరీక్ష ఫలితాలు గురువారం రోజు ఉదయం 11 గంటలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ప్రకటిస్తారని ఎంఈఓ లు సుబ్బరామిరెడ్డి, రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఫలితాలను ఈ క్రింది అధికారిక వెబ్సైట్ ద్వారా పొందవచ్చని తెలిపారుఅలాగే వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అయితే -9552300009 నంబర్‌కు 'అని పంపండి్ణ చాట్‌బాట్ సూచనలను అనుసరించండి్ణ (విద్యా సేవలు) ఎంచుకోంవడం ద్వారా పొందవచ్చు అలాగే ఎస్ఎంఎస్ ద్వారా పొందాలనుకుంటే అని టైప్ చేసి 55352 లేదా 56300 నంబర్‌కు మెసేజ్ పంపడం ద్వారా కూడా రిజల్ట్ తెలుసుకోవచ్చని ఎంఈఓ లు తెలిపారు.

## వి.కోటలో ఘోరం -ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి దారుణ హత్య

**విలేకరుల పై హత్య చేసిన వాడిని శిక్షించాలని తాసిల్దార్ కు వినతిపత్రం.**

**పల్లె వెలుగు దినపత్రిక, గడివేముల**



వి.కోట (చిత్తూరు జిల్లా): రాష్ట్రంలో విలేకరుల రక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది. చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డిని గుర్తుతెలియని దుండగులు అత్యంత పాశవికంగా హత్య చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఘటన వివరాలు: ప్రతిరోజూ లాగే జగన్మోహన్ రెడ్డి ఉదయం వాకింగ్‌కు వెళ్లిన సమయంలో ఈ దాడి జరిగింది. మాటు వేసిన దుండగులు ఆయనను వెంటాడి, వేటాడి కత్తులతో విచక్షణారహితంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా, దుండగులు కనికరం లేకుండా దాడి చేయడంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. దారుణ హత్య: వాకింగ్ చేస్తున్న సమయంలోనే వేటకొడవళ్లతో దాడి చేసిన నిందితులు. తీవ్ర ఆగ్రహం: విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్య వార్త తెలియగానే జర్నలిస్టు సంఘాలు భగ్గుమన్నాయి. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఎన్‌కౌంటర్ డిమాండ్: సభ్య సమాజం తలదించుకునేలా ఉన్న ఈ ఘాతుకానికి పాల్పడిన వారిని వెంటనే ఎన్‌కౌంటర్ చేయాలని విలేకరుల సంఘాలు కోరుతున్నాయి. మీరు పోయిన వార్తలు రాసి విలేకరులపై ఇలాంటి హత్యలు మానుకోవాలని ఈ సందర్భంగా గడివేముల్లోని పాత్రికేయ సోదరులు గడివేముల తాసిల్దార్ వెంకటరమణకు పత్రం సమర్పించారు..

## తొలకరి వర్షాల ముందు నవధాన్యాలు సాగు చేయాలి






**గడివేముల మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్..**

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.**

తొలకరి వర్షాల ముందు నవధాన్యాల సాగు పిడి ఎమ్మెస్ ,చేపట్టాలని, ఈ దిశగా వ్యవసాయ విస్తరణ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన కలిగించాలని తెలియజేయడం జరిగింది. మంగళవారం మరియు బుధవారం మండల పరిధిలోని పెసర వాయి మరియు గడివేముల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్కే, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ ఇవ్వడం జరిగింది. నవధాన్యాల సాగువల్ల నేల సారవంతమై ప్రధాన పంటలకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తాయి, పర్యావరణ కాలుష్యం తగ్గుతుంది, రైతులకు ఖర్చులు తగ్గుతాయని వివరించడం జరిగింది. ఈ దిశగా రైతులు అడుగులు వేయాలని సూచించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం, ఆధునిక విధానాలు తదితర అంశాల అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే మొక్కజొన్న, జొన్న మరియు వరి పంటలను పంట కోత అనంతరం పొలంలో కాల్చకుండా మల్చర్ యంత్రం సహాయంతో పంట వ్యర్థాలను పొలంలోనే ఎరువుగా ఉపయోగ పడే విధంగా చేసుకోవాలి. మల్చర్ యంత్రం ద్వారా పంట వ్యర్థాలను ఒక ఇంచు సైజులో కత్తిరించి పొడి చేయడం జరుగుతుంది. దీని ద్వారా పొలానికి నాలుగు ట్రాక్టర్ల పశువుల ఎరువు తో సమానమైన ఎరువు అందుతుంది. ఇది మూడు నుంచి నాలుగు బస్తాల యూరియాతో సమానం. అనంతరం క్షేత్ర స్థాయిలో జి. రాజశేఖర్ రైతు సాగుచేసిన పిఎండిఎస్ పంటను పరిశీలించడం జరిగింది. అలాగే ఘావీ ఏటీఎం ,మోడల్, బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ముక్తార్ మరియు షైనీ, రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాజశేఖర్ , ప్రభావతమ్మ, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు








**ఎన్‌హెచ్-40పై సంయుక్త తనిఖీలకు శ్రీకారం.**

**29 ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు - వేగవంతమైన పరిష్కారానికి చర్యలు.**

**నెల రోజుల్లో 'ప్రమాద రహిత జిల్లా' లక్ష్యం.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ ఆవరణలో జాతీయ రహదారుల్లో గుర్తించిన బ్లాక్ స్పాట్లపై సంబంధిత అన్ని విభాగాల అధికారులతో కలిసి సంయుక్త తనిఖీ కోసం నిర్వహించిన బస్సు యాత్రను జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ గారితో కలిసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జాతీయ రహదారులు గుర్తించిన బ్లాక్ స్పాట్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ నంద్యాల జిల్లాను నెల రోజుల్లో 'ప్రమాద రహిత జిల్లా' గా తీర్చిదిద్దేందుకు "బ్లాక్ స్పాట్ పరిశీలన యాత్ర"ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొంటూ, ప్రమాదాల నియంత్రణకు సమగ్ర చర్యలు అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు.
ప్రమాదాల గణాంకాలు జిల్లాలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత రెండేళ్లుగా పెరుగుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. 2024 సంవత్సరంలో మొత్తం 542 ప్రమాదాలు సంభవించగా, 271 మంది మృతి చెందారన్నారు. 2025లో ప్రమాదాల సంఖ్య 567కి పెరిగి, మరణాలు 296కి చేరాయన్నారు. ఈ పరిస్థితి పట్ల కలెక్టర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బ్లాక్ స్పాట్ల గుర్తింపు జిల్లా వ్యాప్తంగా ప్రమాదాలు అధికంగా జరుగుతున్న 29 బ్లాక్ స్పాట్లను అధికారులు గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. వాటిలో ఎన్‌హెచ్–40పై 9, ఎన్‌హెచ్–44పై 7, నంద్యాల పట్టణ పరిధిలో 6, ఎన్‌హెచ్–340సి మరియు 544ఐపై కలిపి 7 బ్లాక్ స్పాట్లు ఉన్నాయన్నారు. ఈ బ్లాక్ స్పాట్లను త్వరితగతిన సరిదిద్దేందుకు నేషనల్ హైవేస్, ఆర్ అండ్ బి, పోలీస్, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ శాఖల మధ్య సమన్వయం పెంచుతున్నట్లు తెలిపారు. వచ్చే ఒక నెలలో గుర్తించిన సమస్యలను పరిష్కరించి, నంద్యాల జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. వాహనదారులు వేగ పరిమితులను తప్పనిసరిగా పాటించాలని, జంక్షన్ల వద్ద అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించడం, ద్విచక్ర వాహనదారులు డ్రైవర్‌తో పాటు వెనుక కూర్చున్న వారు కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని కోరారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్‌గా ఈ "బ్లాక్ స్పాట్ పరిశీలన యాత్ర" నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను అధికారులు స్వయంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పోలీస్ శాఖతో పాటు ఆర్ అండ్ బి, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్ హెచ్ ఎ ఐ) మరియు టోల్ గేట్ సిబ్బంది కలిసి పనిచేస్తున్నట్లు వివరించారు. జంక్షన్ల వద్ద వాహనాల వేగాన్ని తగ్గించేందుకు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, ముఖ్య ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు అమర్చడం, రాత్రి సమయంలో దృశ్యమానత పెంచేందుకు తగిన లైటింగ్ సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వచ్చే ఒక నెలలో అన్ని భద్రతా చర్యలను పూర్తి చేసి, నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ (ఎన్ హెచ్ ఏ ఐ) పీడీ బి. అశోక్ కుమార్, ఆర్ఈపీఎల్ (ఆర్ ఈ పి ఎల్) ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్ వంగర, ఆర్ఈపీఎల్ (ఆర్ ఈ పి ఎల్) ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాసులు, ఆర్ఈపీఎల్ రూట్ మేనేజర్ నరియేరవారా రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి, సబ్ డివిజనల్ ఏఎస్పి, ప్రాంతీయ రవాణా అధికారులు, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలి





**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ డిమాండ్**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

నంద్యాల మండలం చాబోలు గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ డిమాండ్ చేశారు. బుధవారం చాబోలు గ్రామంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతానికి వెళ్లిన ఆయన, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్.బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రమవుతున్నా పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని ఉపాధి అధికారులు కూలీలకు తాగునీరు, నీడ కోసం టెంట్లు, ప్రథమ చికిత్స కిట్లు వంటి కనీస వసతులు స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్లు ఖర్చు పెట్టాలని చెప్పడం దారుణమన్నారు. క్షేత్రస్థాయిలో కష్టపడుతున్న కూలీలకు ఇచ్చే వేతనం ఏమాత్రం సరిపోవడం లేదని, పెట్రోలు డీజిల్ నిత్యావసర ధరలు పెరిగిన అనుగుణంగా ఉపాధి కూలీల కనీస వేతనాన్ని 700 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలల తరబడి వేతనాలు రాక కూలీలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి బ్యాంకులో జమ చెల్లించాలని . కూలీల సమస్యలను పరిష్కరించకుంటే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ను హత్య చేసిన నిందితులను శిక్షించాలి

**జర్నిస్టుల రక్షణ చట్టం చేయాలి**

**దాడుల నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయండి**

**ఎమ్మిగనూరు లో ఏపీయుడబ్లుజే ధర్నా**

**ఎమ్మిగనూరు, ఏప్రిల్ 29( పల్లె వెలుగు) :**

చిత్తూరు జిల్లా వి కోట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్ మోహన్ రెడ్డి ను హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్లూజే) రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోరంట్ల కొండప్ప, ఎమ్మిగనూరు తాలుక అధ్యక్షుడు బి శ్రీనివాస నాయుడు,ప్రధాన కార్యదర్శిగా చిన్న ఆకుల నాగరాజు,పట్టణ అధ్యక్షుడు జిబి పరమేశ్వర డిమాండ్ చేశారు. బుదవారం ఏపీయుడబ్లూ జే రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఎమ్మిగనూరు పట్టణంలో ఏపీయుడబ్లూజే ఎమ్మిగనూరు తాలుక అధ్యక్షుడు బి శ్రీనివాస నాయుడు ఆధ్వర్యంలో స్థానిక సోమప్ప సర్కిల్ లో



రాస్తారోకో చేపట్టారు.అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దార్ శ్రీనివాసులు కు వినతి పత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం కు చేరుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిత్తూరు జిల్లా లో ఎర్రచందనం ,గంధపు చెక్క మాఫియా అక్రమ వ్యాపారాలు ను వి కోట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్ మోహన్ రెడ్డి వెలుగులోకి తెచ్చారు.దీనిని జీర్ణించుకోలేని స్మగ్లర్లు కాపు కాచి పక్కా ప్రణాళిక తో జగన్ మోహన్ రెడ్డి కు కత్తులు తో నరికి చంపారు.సీఎం చంద్రబాబు నాయుడు ప్రాతినిథ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా లో జర్నలిస్టు హత్య జరగడం కూటమి ప్రభుత్వం కు మరక. జర్నలిస్టులకు రక్షణ చట్టం అమలు చేసి దాడుల నియంత్రణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు.కార్యక్రమంలో ఏపీయుడబ్లూజే సీనియర్ నాయకులు మక్బూల్, తాలుక వర్కింగ్ ప్రెసిడెంట్ వి రామకృష్ణ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ఈరన్న, సహాయ కార్యదర్శి బాబురాజు, శివ, అనిల్, నాయకులు వెంకటాపురం నాగరాజు, ఉపాధ్యక్షులు తిరుమల వెంకటేష్, నాయకులు గొల్ల రవి కుమార్,బాలాజీ, వి రవి కుమార్ , సి ఈరన్న, గాజుల వెంకటేష్, హరి, ఎం రాజు, బనబసి ఈరన్న,నాగభూషణం, మహానంది, ఏనుగుబాల రాజు, రంగన్న,ప్రసాద్ పాల్గొన్నారు.

# కొండాపురం నుండి బయలు దేరి వస్తున్న సిరి మాను





**దొర్నిపాడు ఏప్రిల్ 29 పల్లె వెలుగు న్యూస్**

దొర్నిపాడు గ్రామంలో 13 సంవత్సరాల తర్వాత అంగరంగ వైభవంగా జరిగే అమ్మవార్ల తిరుణాల జ్యోతి ఉత్సవాలకు ఎద్దులతో తేరు బండి పై గ్రామోత్సవం నిర్వహించే సిరిమానును కొండాపురం గ్రామం నుండి బుధవారం మేళ తాళాలతో పూజలు అందుకుంటూ బయలుదేరిదొర్నిపాడు గ్రామానికి గ్రామ పెద్దలు తీసుకొని వస్తున్నారు జ్యోతులు, తిరుణాల సందర్భంగా గ్రామంలో సిరిసంపదలు కలగాలంటే సిరిమానుతో గ్రామోత్సవం నిర్వహించడం వల్ల గ్రామం సుభిక్షంగా సిరిసంపదలతో ఉంటుందని పెద్దల నానుడి మీ 5 6 ,7 తేదీల్లో జరిగే తిరుణాల మహోత్సవాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారుతిరుణాల అనంతరము అనువాయితీ ప్రకారము సిరిమానును కొండాపురం గ్రామంలో ఉంచడం అనువాయితీ అందులో భాగంగా కొండాపురం నుండి తిరునాళ్లకు సిరిమానును గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామోత్సవంతో తీసుకొస్తున్నారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యవంతమైన సమాజం: డోన్ డిఎల్డి ఓ భాస్కర్ రెడ్డి



**ప్యాపిలి -పల్లె వెలుగు**

మండల కేంద్రమైన ప్యాపిలిలో బుధవారం "స్వచ్ఛపథం" కార్యక్రమం సాగింది. గ్రామాన్ని సుందరంగా, ఆరోగ్యంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అధికారులు, పంచాయతీ సిబ్బంది నడుం బిగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పారిశుధ్య పనుల్లో డోన్ డిఎల్ డి ఓ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఎంఎస్ జీవో శివకుమార్ గౌడ్ స్వయంగా పాల్గొని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య పనుల పరిశీలన గ్రామస్తులకు ఇబ్బందికరంగా మారిన చెత్తాచెదారాన్ని తొలగించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించారు. ప్యాపిలి ప్రధాన ప్రవేశ మార్గం నుండి కలచట్ల రోడ్డు వరకు ఇరువైపులా పేరుకుపోయిన వ్యర్థాలను పూర్తిగా తొలగించారు. పేరుకుపోయిన భారీ వ్యర్థాలను తరలించేందుకు రెండు ట్రాక్టర్లను వినియోగించారు. ఈ సందర్భంగా డిఎల్పిఓ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం అధికారుల బాధ్యత మాత్రమే కాదు.. అది ప్రతి ఒక్క పౌరుడి సామాజిక బాధ్యత అని గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే అంటువ్యాధులు దరిచేరవు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి." ఎంపీడీవో శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్యాపిలి గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ రహిత ప్యాపిలి కోసం అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. రోడ్లపై చెత్త వేయకూడదని, తడి-పొడి చెత్తను వేరు చేసి పంచాయతీ వాహనాలకే అందించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పీడీఓలు సచివాలయ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లో అల్పాహారం చేసిన కమిషనర్ చల్లా ఓబులేసు





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

బాబూ.. టిఫిన్ బాగుందా? రోజు ఇక్కడే టిఫిన్ చేస్తావా? సిబ్బంది ఎలా వ్యవహరిస్తారు? అంటూ నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్న క్యాంటీన్లో స్థానికులతో అప్యాయంగా మాట్లాడారు. బుధవారం ఉదయం కొండారెడ్డి బురుజు వద్ద ఉన్న అన్న క్యాంటీన్, ముజఫర్ నగర్ రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. పారిశుద్ధ్య తనిఖీల అనంతరం ముజఫర్ నగర్ రోడ్డులోని అన్న క్యాంటీన్లో ఆయన అల్పాహారం చేశారు. ఆయనతో పాటు ఆయన సిబ్బంది, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘుతో సైతం అల్పాహారం చేయించి రుచిపై ఆరా తీశారు. స్వయంగా టోకెన్ తీసుకుని, అల్పాహారం చేస్తున్న వారితో మాట్లాడుకుంటూ అల్పాహారం చేశారు. అన్న క్యాంటీన్ల పరిసరాల్లో తిరిగారు. తాగునీటిని శుభ్రమైన ప్రదేశాల్లో ఉంచాలని, డస్ట్‌బిన్‌లను ప్రతిరోజు శుభ్రం చేయాలని సూచించారు. అన్న క్యాంటీన్లలో భోజనం చేసే ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందేలా, నాణ్యత, పారిశుద్ధ్య ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం.రఘు, శానిటేషన్ ఇంస్పెక్టర్లు రమేష్, లోకేష్, ఎంజల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు జగన్మోహన్ రెడ్డి హత్యతో రగిలిన కర్నూలు: నిందితులను ఉరితీయాలని జర్నలిస్టుల గర్జన!

- తక్షణమే 'జర్నలిస్టు రక్షణ చట్టం' అమలు చేయాలి
- యునైటెడ్ జర్నలిస్ట్స్ ఫోరం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డి పాశవిక హత్యతో కర్నూలు జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కలంతో నిజాలను నిర్భయంగా రాసే జర్నలిస్టులపై జరుగుతున్న వరుస దాడులకు జగన్మోహన్ రెడ్డి హత్య పరాకాష్ట అని జర్నలిస్ట్ లోకం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘోర హత్యను నిరసిస్తూ యునైటెడ్ జర్నలిస్ట్స్ ఫోరం ఆధ్వర్యంలో స్థానిక డిపో సమీపంలో బుధవారం సాయంత్రం భారీ ఎత్తున 'కొవ్వొత్తుల నిరసన' ప్రదర్శన నిర్వహించారు. హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు! ఈ సందర్భంగా ఫోరం నేతలు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులకే రక్షణ లేకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి హత్య వెనుక ఉన్న ఎంతటి వారినైనా సరే వెంటనే అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితుడి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణమే 'జర్నలిస్టుల రక్షణ చట్టాన్ని' అమల్లోకి తీసుకురావాలని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నిరసనలో పాల్గొన్న ప్రముఖులు: ఈ నిరసనలో జర్నలిస్టు నేతలు మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి, న్యాయం కోసం గొంతెత్తారు. పాల్గొన్న వారిలో: యూసుఫ్ ఖాన్ (గౌరవ అధ్యక్షులు) సత్యనారాయణ (వ్యవస్థాపక అధ్యక్షులు) గిలిగిత్త విజయ్ (జిల్లా అధ్యక్షులు) ఉమ్మల రాజశేఖర్ (జిల్లా కార్యదర్శి) నగర అధ్యక్షుడు నాగేంద్రుడు కమిటీ సభ్యులు: వి. విజయకుమార్, మధు, మల్లికార్జున, రాజు, లక్ష్మినారాయణ.వారణాసి ప్రసాద్, విద్యాసాగర్, కిశోర్ కుమార్ రెడ్డి, అబ్దుల్లా (జిల్లా కార్యదర్శి) జర్నలిస్టుల ప్రాణాలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని జర్నలిస్ట్ నేతలు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# పంట మార్పిడి ద్వారా రైతుల ఆదాయం పెంపు









**తక్కువ నీరు, తక్కువ ఎరువులతో అధిక లాభాల దిశగా అడుగులు. హార్టికల్చర్ వైపు మళ్లితేనే రైతులకు స్థిరమైన ఆదాయం. బీడు భూముల వినియోగంతో కొత్త అవకాశాలు. సేంద్రీయ వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యం కాపాడాలి. వ్యవసాయంలో సాంకేతికతతో నూతన మార్పులు. ధాన్యం నాణ్యత పెంచితేనే రైతులకు గిట్టుబాటు ధర. మిల్లెట్స్, పప్పుధాన్యాలతో ఆదాయం పెంపు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో వ్యవసాయ రంగాన్ని లాభదాయకంగా, స్థిరంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించనున్న జోనల్ రీసెర్చ్ అండ్ ఎక్స్‌టెన్షన్ అడ్వైజరీ కౌన్సిల్ ( జట్ ఆర్ ఈ ఏ సి) సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సమావేశంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ డైరెక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు, విస్తరణ డైరెక్టర్ జి. శివ నారాయణ, ఆర్ఏఆర్ఎస్ రీసెర్చ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. జాన్సన్, అనంతపురం, కర్నూలు, సత్యసాయి, నంద్యాల జిల్లాల వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 3.35 లక్షల మంది రైతులు తమ జీవనోపాధిగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా, స్థిరంగా తీర్చిదిద్దేందుకు ఆధునిక సాగు విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఇచ్చే పంటలు, నీటి వనరుల సమర్థ వినియోగం వంటి అంశాలపై దృష్టి సారిస్తూ సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, శిక్షణలు అందించి, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా వారి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూమి సంరక్షణ, తక్కువ కాలంలో అధిక దిగుబడి సాధించే పంటల ఎంపిక, తక్కువ నీరు మరియు ఎరువులతో అధిక లాభాలు అందించే విధానాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో వరి, మొక్కజొన్న, మిర్చి వంటి పంటలు అధికంగా సాగు చేస్తున్నట్లు వివరించారు. రైతుల ఆదాయం పెంపుతో పాటు మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఆదాయంలో వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు సుమారు 42 శాతం వాటా కలిగి ఉన్నాయని, ముఖ్యంగా హార్టికల్చర్ రంగం రైతులకు అధిక ఆదాయం అందిస్తున్నదని తెలిపారు. వ్యవసాయంలో పంట మార్పిడి అత్యవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో 82 శాతం నల్లరేగడి భూములు ఉండటంతో వరి సాగుపై ఆధారపడటం తగ్గించి, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మళ్లాలని సూచించారు. బహుళ పంటల సాగు, మిశ్రమ పద్ధతులు ప్రోత్సహించడం ద్వారా ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 2.5 నుంచి 3 లక్షల ఎకరాల బీడు భూములను వినియోగంలోకి తీసుకువచ్చి పప్పుధాన్యాలు, చిరుధాన్యాల సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతుల ఆదాయంలో మండలాల వారీగా వ్యత్యాసాలు ఉన్నాయని, మహానంది, డోన్, పాణ్యం మండలాలు అగ్రస్థానంలో ఉండగా, నందికొట్కూరు, గోస్పాడు మండలాల్లో తక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ అసమానతలను తగ్గించేందుకు ప్రణాళికాబద్ధ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయంలో ఆధునిక సాంకేతికత వినియోగం పెంచడం అత్యంత కీలకమన్నారు. శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన సాంకేతికత రైతులకు నేరుగా చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రదర్శన ప్లాట్లు పెంచడం ద్వారా రైతుల్లో అవగాహన మరియు నమ్మకం పెంపొందించవచ్చని తెలిపారు. ఎరువుల అధిక వినియోగంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా డీఏపీ ఎరువుల వినియోగంలో ముందంజలో ఉండటం వల్ల భూసారం తగ్గిపోతుందని, రసాయనాల ప్రభావం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. సేంద్రీయ వ్యవసాయం, సమతుల్య ఎరువుల వినియోగం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ధాన్యం విక్రయంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం అత్యవసరమని కలెక్టర్ తెలిపారు. తేమ శాతం 17 శాతం కంటే తక్కువగా ఉంచి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. సరైన పద్ధతిలో ఆరబెట్టకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల సాగు మరియు సాంకేతికత వినియోగంపై దృష్టి సారించాలని సూచిస్తూ, వరదలను తట్టుకునే వంగడాలు, తక్కువ ఎత్తు మొక్కజొన్న రకాలు సాగు చేయాలని సూచించారు. మిల్లెట్స్ వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్రకృతి వ్యవసాయంలో సాంకేతికత వినియోగం పెంపు ద్వారా వినియోగదారుల్లో విశ్వాసం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పశు సంవర్ధక రంగం ద్వారా జిల్లాలో రోజుకు 11 లక్షల లీటర్ల పాల ఉత్పత్తి జరుగుతోందని, సరైన మేత అందిస్తే దీనిని 22 లక్షల లీటర్లకు పెంచే అవకాశముందని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని పేర్కొన్న కలెక్టర్, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య మరియు పశు సంవర్ధక శాఖలు కలసి పనిచేయాలని సూచించారు. భూగర్భ జలాల పెంపు, సాగు నీటి సమర్థ వినియోగంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కూరగాయల ధరల అస్థిరత రైతులకు నష్టాన్ని కలిగిస్తున్నదని పేర్కొన్న కలెక్టర్, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. హార్టికల్చర్ పంటలు, కొత్త పంటల సాగు, ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక పంటల విస్తరణ ద్వారా రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని, నంద్యాల జిల్లాను వ్యవసాయంలో రాష్ట్రంలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. అంతకుముందు వ్యవసాయ విశ్వవిద్యాలయ వ్యవసాయ డైరెక్టర్ సిహెచ్. శ్రీనివాసరావు, విస్తరణ డైరెక్టర్ జి. శివనారాయణ, ఆర్ఏఆర్ఎస్ రీసెర్చ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. జాన్సన్‌లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆధునిక వ్యవసాయ పద్ధతులు మరియు అనుసరించాల్సిన మెలకువలపై రైతులకు వివరించారు.

# జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి







- జగన్మోహన్ రెడ్డి హత్య దారుణం
- జర్నలిస్టు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలి
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

**కర్నూలు బ్యూరో. ఏప్రిల్ 29 (పల్లె వెలుగు ) :**

చిత్తూరు జిల్లా వీ కోట ఆంధ్రజ్యోతి రిపోర్టర్ జగన్మోహన్ రెడ్డిని హత్య దారుణమని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయుడబ్లూజే) జాతీయ కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్.రాజు, ఐజేయూ జాతీయ సమితి సభ్యులు ఎన్ వెంకట సుబ్బయ్య, కే నాగరాజు, సీనియర్ నాయకులు చంద్ర శేఖర్, రాష్ట్ర సమితి సభ్యులు వైవీ కృష్ణా రెడ్డి, జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధ్యక్షుడు బోయ క్రాంతి నాయుడు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లెనిన్, ఆంధ్ర జ్యోతి ఎడిషన్ ఇంచార్జి చల్లా నవీన్ డిమాండ్ చేశారు. హత్యను నిరసిస్తూ.. బుధవారం మీడియా రూం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీ విగ్రహం దగ్గర ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 15 సంవత్సరాలుగా ప్రజల సమస్యలపై అనేక కథనాలు రాసి అందరి గుండెల్లో స్థానం సంపాదించుకున్న వ్యక్తి జగన్ అన్నారు. అలాగే పాలకులు చేస్తున్న అన్యాయాలపై కూడా వ్యక్తిగతంగా పోరాటం చేస్తున్నారన్నారు. అలాంటి మంచి వ్యక్తిని మంగళవారం ఉదయం వాకింగ్ వెళ్లిన సమయంలో కొంత మంది దుండగులు కాపుకాసి వేటకొడవళ్ళతో దారుణంగా నరికి చంపడం దుర్మార్గం అన్నారు. శ్రీ గంధం మాఫియా అరాచకాలపైన, గత పాలకుల కుట్రలు, కుతంత్రాల పైన వ్యతిరేకంగా వార్తలు రాసినందుకే నరికి చంపడం జరిగిందన్నారు. జగన్ ను చంపిన వారిని వెంటనే అరెస్ట్ చేసి ఉరి తీయాలని డిమాండ్ చేశారు. అలాగే భవిషత్ లో ఇలాంటి దారుణాలు జరగకుండా డాక్టర్ల తరహాలో జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టు మరణంతో ఆ కుటుంబం ఇబ్బంది పడకుండా ఆదుకోవాలని కోరారు. అనంతరం డీఆర్ఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ ఎడిటర్ పినాక పాణి, ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శులు అవినాష్, శివరాజ్ కుమార్, వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు చిరంజీవి, మాజీ కోశాధికారి హుస్సేన్, ఏపీ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఫీ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్, యూనియన్ నాయకులు దిశ నాగేశ్వర రావు, భాస్కర్, కర్నూలు నగర నాయకుపు బోయ మల్లికార్జున, శ్రీనాథ్ రెడ్డి, శ్రీనివాస రాజు, లక్ష్మన్న, వెంకటేష్, తుంబల్, సీనియర్ స్టాఫ్ రిపోర్టర్ మల్లి, ఆసిఫ్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శీను, ఐఎఫ్టీయూ జిల్లా కార్యదర్శి తిరుపాల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న, సతీష్, నరాల జయచంద్రా రెడ్డి, ఫోటో జర్నలిస్టులు అంజి, వీడియో జర్నలిస్టులు శేఖర్, చాంద్ బాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల పరిశుభ్రత పై చర్యలు





**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 29:**

రహదారుల పరిశుభ్రతపై సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ కమిషనర్ అధికారులందరికీ ఆదేశాలు జారీ చేశారు. ఇకనుండి ప్రతి బుధవారం స్వచ్ఛపథం రోజుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో రహదారుల పక్కన ఉన్న చెత్త తొలగింపు తో పాటు రోడ్ల పరిశుభ్రతను చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామ ప్రధాన రహదారులు అంతర్గత వీధుల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. శుభ్రత కార్యక్రమం చేపట్టే ముందు తర్వాత ఫోటోలు తీసి నమోదు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో చెత్త నిర్వహణ పద్ధతులను మెరుగుపరిచి ఎక్కడ చెత్త పేరుకొని పోకుండా చర్య చేపట్టాలని పేర్కొన్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి శుభ్రత పనులను అధికారులు పర్యవేక్షించాలని ఆదేశాలలో పేర్కొన్నారు. చేపట్టిన కార్యక్రమాలను పి ఆర్ వన్ యాప్ లో సమయానికి అప్డేట్ చేయాలని పేర్కొన్నారు. డంపింగ్ యార్డులు ఎస్ డబ్ల్యూ పిసి మరియు ఇతర శుభ్రత మౌలిక సదుపాయాలను సమర్థంగా వినియోగించాలని పేర్కొన్నారు. గ్రామాశ్రీబ పరిశుభ్రంగా కనిపించేలా అవసరమైన చర్యలు నిరంతరం తీసుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్యకర్తలు అందరూ ప్రతి బుధవారం స్వచ్ఛ పథకం కార్యక్రమాన్ని సమస్తవంగా నిర్వహిస్తూ సూచనలను తప్పక పాటిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలలో పేర్కొన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఏ కోడూరు పార్నపల్లి బండి ఆత్మకూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పారిశుద్ధ కార్మికులు హరిత రాయబారుల సహాయంతో ప్రధాన రహదారుల పక్కన ఉన్న చెత్తను అధికారులు తొలగించారు. ప్రత్యేకంగా ప్రోక్ లైనర్ను ఏర్పాటు చేసి, రోడ్ల పక్కన ఉన్న చెత్త అంతటిని ట్రాక్టర్ల ద్వారా తరలించి రోడ్ల పక్కన పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పారు. రోడ్డు పక్కన జరుగుతున్న పరిశుభ్రత పనులను బండి ఆత్మకూరు స్పెషల్ ఆఫీసర్ పద్మావతమ్మ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం, పార్నపల్లి,బండి ఆత్మకూరు గ్రామపంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు ఇర్ఫాన్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు ఏజీపీ ల గౌరవ వేతనం 25 శాతం పెంపు

**రూ.44,000 నుండి రూ.55,000 కు పెంచుతూ సీఎం నిర్ణయం**

**జిల్లా కోర్టుల్లో జీపీ లు, ఏజీపీలకు కూడా పెంచే ప్రతిపాదన**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి. ఏప్రిల్ 29 (పల్లె వెలుగు ) :**

రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టులో పనిచేస్తున్న ఏజీపీల ( అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్లు) గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.హైకోర్టు ఏజీపీలకు ప్రస్తుతం ఇస్తున్న వేతనం మొత్తం రూ.44,000 నుండి రూ.55,000 కులి పెంచుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. లివీరితోపాటు జిల్లా కోర్టుల్లో పనిచేస్తున్న జీపీలు, ఏజీపీలకు కూడా వేతనాన్ని పెంచేందుకు ప్రతిపాదనలు పంపవలసిందిగా సియం ఆదేశించినట్లు మంత్రి ఫరూక్ వెల్లడించారు.రాష్ట్రంలో 86 మంది దాకా ఏజీపీలు ఉన్నారని, వారి గౌరవ వేతనం పెంపుతో ప్రభుత్వం పై సంవత్సరానికి రూ. 1,13,52,000/- అదనపు భారం పడుతుందని మంత్రి తెలిపారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా లా ఆఫీసర్ల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ పెంపుదల చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి ఫరూక్ ధన్యవాదాలు తెలిపారు. గౌరవ



వేతనం పెంపుదలకు కృషి చేసిన న్యాయ శాఖ కార్యదర్శి ప్రతిభా దేవి ని అభినందిస్తూ జిల్లా కోర్టుల్లో జీపీలు, ఏజీపీలకు కూడా గౌరవ వేతనం పెంపుదలను వర్తింప చేయడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

# రైతులను ప్రోత్సహించేలా ప్రకృతి వ్యవసాయం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 29 :**

ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులను ప్రోత్సహించాలని బండి ఆత్మకూరు మండలం వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రైతు సేవ కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ప్రీ మాన్సూన్,డ్రై సోయింగ్,హాఫ్ మూన్ మోడల్స్, ఏ గ్రేడ్ మోడల్ గురించి అవగాహన కల్పించి, ప్రీ మాన్సూన్ డ్రై షోయింగ్ విధానంలో వర్షాభాగం పరిస్థితులు ఉన్నప్పుడు ప్రధాన పంటలకు సంబంధించిన విత్తనాలను బయోడైవర్సిటీకి సంబంధించిన విత్తనాలు బీజామృతం,బంకమన్ను పొడి, ఘన జీవామృతం బూడిదలతో లేపనం చేసి విత్తడం జరుగుతుందని తెలిపారు. దీనివల్ల విత్తనాలు మొలకెత్తి గుణం దెబ్బతినకుండా తొలకరి వర్షాలు పడినప్పుడు విత్తనాలు మొలకెత్తడం జరుగుతుందని అన్నారు. సంవత్సరం పొడుగునా పంటలతో భూమి కప్పి ఉంచడం జరుగుతుంది అని ఆఫ్ మూన్ మోడల్ వలన భూమి కోత కు గురికాకుండా వర్షపు నీరు నిల్వ ఉంచడం జరుగుతుందని ఏవో పేర్కొన్నారు. ప్రస్తుతం వ్యవసాయ రంగం అధిక దిగుబడులు అధిక ఆదాయం కోసం రసాయనాలు, పురుగుమందులు,విచక్షణారహితంగా వాడటం వలన భూములు నిసారమై చౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. భూమిలో పోషకాలు, సూక్ష్మజీవులు కనుమరుగవుతున్నాయని భూమి



సారవంతం లేక పంటలు దిగుబడులు తగ్గుతున్నాయి అని, ఖర్చులు కూడా ఎక్కువ అవుతున్నాయని అన్నారు. రసాయనక ఎరువుల వాడకం వల్ల జరిగే నష్టాలు గురించి రైతులకు తెలియజేయాలని, అన్ని రకాల పంటల పైన పురుగుమందులు వాడటం వల్ల వాటి ద్వారా వచ్చే ఆహార ఉత్పత్తులు, విషపూరిమితమైనవి తినడం వల్ల అనేక రోగాలకు గురి అవుతున్నామని పేర్కొన్నారు. వీటిని సేంద్రియ పద్ధతిలో ప్రతి రైతు ఆరోగ్యవంతమైన పంటలు పండించుకోవడానికి రైతులకు అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు. అందులో భాగంగా నవధాన్యాలు భూముల్లో వేయడం వల్ల వాటి ప్రయోజనాలు పురుగుమందుల స్థానంలో కషాయాలు, ద్రావణాలు వాడాలని భూసారానికి చెరువు మట్టి, పచ్చి రొట్టె పైర్లు ఘన జీవామృతం ద్రవ జీవామృతం, కంపోస్ట్ ఎరువులు బయో పార్టీలైజర్స్ వాడించాలని సూచించారు. మండలంలో ప్రకృతి వ్యవసాయ మండలం ఇన్చార్జి ఆశీర్వాదం




వారి సిబ్బందితో విత్తన కూలికలను తయారు చేసే విధానాలను ప్రత్యక్షంగా చూపించారు. వాటి ఉపయోగాలను గురించి తెలియజేశారు. పీఎండిఎస్ కిట్లు లో గల 31 రకాల పంటల విత్తనాలను చూపించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతులు అనుభవాలను తెలుసుకోవడం జరిగింది. రైతులకు కావాల్సిన 31 రకాల విత్తనాలతో పీఎండిఎస్ కిట్లు ఈ ర్నపాడు బీఆర్సీ సెంటర్ నందు అందుబాటులో ఉన్నాయని ఏవో తెలియజేశారు. ఎర్నపాడు బయో ఇన్పుట్స్ సెంటర్ ద్వారా రైతులకు కావలసిన అన్ని రకాల ఇన్పుట్స్ అందుబాటులో లభిస్తాయి కనుక గ్రామాలలో రైతులు అందరి చేత ప్రకృతి వ్యవసాయం చేయించాలని సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది లక్ష్మయ్య హిమబిందు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది సుహాసిని, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ,అర్పత్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శివకుమార్,మహేంద్ర, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ గణనకు 'ఒక్కరోజే : కమిషనర్ చల్లా ఓబులేసు

**మే 1 నుండి గృహ గణన సర్వే ప్రారంభం**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**



దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే జనగణనలో భాగంగా మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టిన ఈ-స్వీయ గణన గురువారంతో ముగియనుందని, శుక్రవారం నుండి గృహ గణన సర్వే ప్రారంభమవుతుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క రోజు మాత్రమే సమయం ఉన్నందున ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి స్వీయ జనగణనలో భాగంగా తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ పాల్గొంటే కచ్చితమైన, దోషరహిత సమాచారం లభిస్తుందని తెలిపారు. స్వీయ జనగణనకు గురువారం వరకు మాత్రమే అవకాశం ఉందని, ప్రజలు అధికారిక పోర్టల్ ౦వ.ఎవఅంబం.స్త్రశీజ.అఅ లో వివరాలు నమోదు చేయాలని సూచించారు. నమోదు పూర్తయ్యాక 11 అంకెల ప్రత్యేక సంఖ్య (రాజు×ణ) జనరేట్ అవుతుందని తెలిపారు. శుక్రవారం నుండి గృహ గణన సర్వే ప్రారంభమవుతుందని, ఆ సమయంలో ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు యస్ఈఐడి నెంబర్ ఇచ్చి సహకరించాలని కోరారు. ఇప్పటికే సిబ్బందికి రెండు విడతల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జనగణన సిబ్బంది చరవాణి నంబర్ తప్ప ఇతర వివరాలు లేదా ఓటీపీలు అడగరని, వేలిముద్రలు లేదా ఐరిస్ సేకరించరని స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి మోసాలకు గురి కాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సందేహాల నివృత్తి కోసం 1855 టోల్ ఫ్రీ నంబర్‌ను సంప్రదించవచ్చని కమిషనర్ తెలిపారు.

# ఆదోని జిల్లాపై నోరు ఉండి మాట్లాడలేని పాలక ప్రతి పక్షాలు మనకు అవసరమా



**ఆదోని (పల్లె వెలుగు):**

ప్రజల చేత ఎన్నుకోబడి అధికార పీఠం ఎక్కిన నాయకులు గతంలోనూ ఇప్పుడు ఐదు నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఆదోని జిల్లా కోసం పాలక ప్రతిపక్ష నాయకులకు ప్రభుత్వం మెడలు వంచే దమ్ము లేదా? సత్తా లేదా? రోషము? పౌరుషము లేదా? ఆదోని జిల్లా జిల్లా విషయంలో ఎందుకు నాయకులు మౌనంగా ఉన్నారు? ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటి ఆధ్వర్యంలో165 రోజుల నుండి సుదీర్ఘ రిలే నిరాహార దీక్షలో సుభాష్ చంద్రబోస్, పి కుమార్, రామకృష్ణ,రామాంజనేయులు, కూర్చోవడం జరిగింది రిలే నిరాహార దీక్షను ఉద్దేశించి జేఏసీ నాయకులు దాసరి నరేష్ కుమార్, మాదాసు జగన్, పిఎస్ వీరేష్, మాట్లాడుతూ ఆదోని కోసం మన భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం ప్రజల అభిమానం కోసం ఈ నాయకులు ఎందుకు త్యాగం చేయలేకపోతున్నారు ప్రజల పక్షాన ఎందుకు నిలబడలేక పోతున్నారు ప్రతి ఓటరు ప్రశ్నించుకోవాలి?? మనకు ఆదోని జిల్లా ముఖ్యం, అభివృద్ధి ముఖ్యం, పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుట ముఖ్యం యూనివర్సిటీలు రావడం ముఖ్యం ఈ న్యాయమైన పోరాటంలో ఈ నాయకులు మనకెందుకు మద్దతు పలకలేకపోతున్నారు? ప్రభుత్వం దగ్గర మాట్లాడే సత్తా లేదా సాధించుకునే దమ్ము లేదా ముడుపులు మూడుతున్నాయా కారణం? ఎందుకోసం ప్రజల పక్షాన ఆదోని జిల్లా పోరాటంలో పాల్గొని ఖచ్చితమైన హామీ ఇవ్వలేకపోతున్నారు, ఇక ఏ నాయకుడు మనకు అవసరం ఏ పార్టీ మనకు అవసరమో ఐదు నియోజకవర్గాల ప్రజలు, మరియు ఓటర్ మహాశయులు, ప్రజా కుల సంఘాల మేధావులు గ్రహించండి, యువత ముఖ్యంగా మీరు మేల్కోవాలి ఎందుకంటే భవిష్యత్తులో ఎన్నో ఉత్తమ చదువులు చదివి ఉద్యోగ మరియు అభివృద్ధి చెందాలంటే నీ వంతుగా ఆదోని జిల్లా సాధనలో భాగస్వామి వై భావితరాలను కాపాడుకో, ఓ యువత మేలుకో? ఈ కార్యక్రమంలో, ఆదోని జిల్లా సాధన జేఏసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుమ్మల బాలస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు దిబ్బనకళ్ళు ఉసేనప్ప, మరియు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది నిర్వహణ మండలి ఛైర్మన్ భేటీ ముఖ్యమంత్రితో చర్చలు

- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మర్యాదపూర్వక సమావేశం
- నీటిపారుదల అంశాలపై చర్చ
- ఇరిగేషన్ శాఖ అధికారుల హాజరు



హైదరాబాద్, ఏప్రిల్ 29

గోదావరి నది నిర్వహణ మండలి ఛైర్మన్ పి దోర్జే గ్యాంబా తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ తెలంగాణ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా గోదావరి జలాల వినియోగం, నిర్వహణకు సంబంధించిన అంశాలపై చర్చలు జరిగినట్లు సమాచారం. రాష్ట్రానికి సంబంధించిన నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై కూడా ఇరువురు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్యదర్శి ఈ శ్రీధర్ కూడా పాల్గొన్నారు. గోదావరి నది నీటి నిర్వహణలో సమన్వయం అవసరంపై అధికారులు అభిప్రాయపడ్డారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మొత్తానికి ఈ భేటీ గోదావరి నది నిర్వహణకు సంబంధించిన అంశాల్లో కీలకంగా మారనున్నట్లు అధికారులు భావిస్తున్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మొత్తానికి ఈ భేటీ గోదావరి నది నిర్వహణకు సంబంధించిన అంశాల్లో కీలకంగా మారనున్నట్లు అధికారులు భావిస్తున్నారు.రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మొత్తానికి ఈ భేటీ గోదావరి నది నిర్వహణకు సంబంధించిన అంశాల్లో కీలకంగా మారనున్నట్లు అధికారులు భావిస్తున్నారు.రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చర్చించినట్లు సమాచారం. నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు. మొత్తానికి ఈ భేటీ గోదావరి నది నిర్వహణకు సంబంధించిన అంశాల్లో కీలకంగా మారనున్నట్లు అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రాల మధ్య సమన్వయం ద్వారా నీటి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# మంత్రి సీతక్కకు ఉత్తమ సేవా పురస్కారం

హైదరాబాద్, ఏప్రిల్ 29




మంత్రి సీతక్క ప్రజాసేవలో అందించిన విశిష్ట కృషికి గుర్తింపుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదాపూర్ శిల్పకళా వేదికలో నిర్వహించిన ఈ ఘన కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును స్వీకరించారు. వేలాది మంది విద్యార్థులు, ప్రముఖులు, అధికారులు హాజరైన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, మహిళలు, చిన్నారుల సంక్షేమం, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం మంత్రి సీతక్క చేసిన సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రజలతో మమేకమై, క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరించే నాయకురాలిగా ఆమెకు ఉన్న గుర్తింపు ఈ అవార్డుతో మరింత బలపడింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రజాసేవలో ఆయనకు ఉన్న అనుభవం, దేశ అభివృద్ధిపై ఆయన చూపిన దిశానిర్దేశం ఎంతో ప్రేరణనిచ్చేదిగా ఉంటుందని అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మంత్రి సీతక్క ప్రేరణాత్మకంగా మాట్లాడారు. జీవితంలో సాధించాలంటే కష్టపడి చదవడం తప్పనిసరి అని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని దానికోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్య మనిషి ఆత్మగౌరవాన్ని పెంచే శక్తి అని, దాన్ని ఎవరూ దోచుకోలేరని స్పష్టం చేశారు. తన వ్యక్తిగత జీవితాన్ని ఉదాహరణగా చెబుతూ, పదో తరగతి తర్వాత చదువు ఆపిన తాను తరువాత మళ్లీ చదువును కొనసాగించి ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం, పీహెచ్‌డీ పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజాసేవతో పాటు విద్యను కొనసాగించడం సాధ్యమేనని, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ములుగు జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల క్రమశిక్షణ, జిల్లా యంత్రాంగం సమన్వయం, విద్యార్థుల కృషి కలిసి ఈ విజయాన్ని సాధించాయని వివరించారు. విజయాన్ని కొనసాగిస్తూ మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రముఖ జర్నలిస్ట్ వెంకట్ నారాయణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మంత్రి సీతక్క సేవలను కొనియాడుతూ ఆమె ప్రజాసేవ పట్ల అంకితభావాన్ని ప్రశంసించారు. మొత్తానికి ప్రజల కోసం అంకితభావంతో పనిచేసే నాయకత్వానికి ఈ పురస్కారం గుర్తింపుగా నిలిచింది.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ కార్యక్రమం



మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల మండలములోని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి, వ్యవసాయ విస్తరణ అధికారులకు 28.04.26 మరియు 29.04.26 వ తేదీ లలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల పై శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వివిధ పంటల సాగు విధానాలు, రసాయన ఎరువులు మరియు పురుగు మందులు వాడకం తగ్గించి నాటి ఆవు యొక్క మూత్రం, పేడ తో తయారు చేసిన జీవామృతం, ఘనజీవామృతం, ప్రకృతి లో లభించే సహజ పదార్థాలతో తయారు చేసిన వివిధ కాషాయలతో సాగు విధానాలు గురించి సిబ్బందికి అవగాహన కల్పించడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ పి.ఎం.డి.ఎస్ ( పి.ఎం.డి.ఎస్) కిట్ల ఉపయోగాలను వివరించడం జరిగినది.

ప్రకృతి వ్యవసాయంలో భాగంగా వివిధ రకాల పంటలకు సంబంధించిన అనగా 25 నుంచి 30 రకాల విత్తనాలను ఒక కిట్ లాగా తయారు చేసి రైతులకు అందించి, తొలకరి వర్షాలు కురిసిన వెంటనే పొలాల్లో విత్తుకోవాలని రైతులకు సూచించాలని రైతు సేవా సిబ్బందికి చెప్పడం జరిగినది. ఈ విధంగా చేయుట వలన భూమి నిరంతరం పచ్చదనంతో కప్పబడి , తదుపరి వర్షాకాలంలో సాగు చేసే పంటలకు సేంద్రీయ ఎరువుగా ఉపయోగపడుతుందని, అలాగే భూమిలో సూక్ష్మజీవుల సంఖ్య వృద్ధి చెందుతుందని, భూమి నీటిని నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని అలాగే మొక్కలకు అవసరమైన అన్ని పోషకాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ ఖరీఫ్ కాలంలో రాబోవు ఎల్నినో ప్రభావాన్ని పంటలు తట్టుకోగలవని, కావున రైతులు తప్పనిసరిగా ఈ పద్ధతిని ఆచరించే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. తర్వాత పాండురంగాపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేసిన పంటలను వ్యవసాయ శాఖ సిబ్బంది సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది భాష, ప్రభావతి, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొనటం జరిగినది.

# ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం –ప్రయాణికులకు కష్టం




కోసిగి బస్టాండ్ లో ప్రయాణికుల నరకయాతన...

ప్రయాణికులు కూర్చునే స్థలంలో వాహనాలు పార్కింగ్..




కోసిగి, ఏప్రిల్ - 29 (పల్లెవెలుగు):

మండలం స్థానిక బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులు వేచి ఉండాల్సిన ప్రాంతం ప్రస్తుతం అక్రమ పార్కింగ్‌కు నిలయంగా మారింది. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల కోసం కేటాయించిన స్థలంలో బైక్‌లను ఇష్టానుసారంగా పార్క్ చేయడం వల్ల సామాన్య ప్రజలు, ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు విద్యార్థులు నిలబడటానికి కూడా చోటు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండ్ అనేది ప్రజల సౌకర్యార్థం నిర్మించినది, కానీ కోసిగి బస్టాండులో పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. ప్లాట్‌ఫారమ్‌ల లోపల బైక్‌లు పార్కింగ్ చేస్తున్నారు బస్సులు ఆపడానికి, ప్రయాణికులు ఎక్కడానికి తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఆర్టీసీ నిబంధనల ప్రకారం నిర్ణీత పార్కింగ్ స్థలంలోనే వాహనాలు నిలపాలి, కానీ ఇక్కడ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ అక్రమ పార్కింగ్ అధికారుల కళ్లముందే జరుగుతున్నా, వారు మౌనం వహించడం వెనుక ఉన్న ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రయాణికులకు ఈ దుస్థితి దాపురించింది. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకోవడంపై ఉన్న శ్రద్ధ, ప్రయాణికుల కనీస సౌకర్యాలపై లేకపోవడం శోచనీయం. వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సమస్యలు వెంటనే పరిష్కరించకుంటే, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాము.

# ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు:ఏవో









మహానంది, పల్లె వెలుగు

ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం మహానంది మండలం బుక్కాపురంలోని వెలుగు భవనంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ వ్యవసాయ, ఉద్యాన నాయకులు, ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్పీలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ..రైతులు రసాయనిక ఎరువులకు బదులుగా ఘన, ద్రవ జీవామృతాలను వాడాలని సూచించారు. అనంతరం వాటి తయారీ విధానాన్ని సిబ్బందికి వివరించారు. భూసారాన్ని కాపాడుకుంటూ లాభసాటి వ్యవసాయం చేయాలని ఆయన కోరారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సిసింద్రీ, అంజనమ్మలు మాట్లాడుతూ...ఎల్ నినో ప్రభావం వలన వాతావరణంలో మార్పులు సంభవిస్తాయని, రైతులు పంటల ప్రణాళికపై తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతులు ముందు జాగ్రత్తగా 30 రకాల విత్తనాలు కలిగిన ఫ్రీ మాన్సూన్ డ్రైసోయింగ్ కిట్లను పొలంలో వేసుకోవడం ద్వారా నేల సారవంతతను, నేల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. విత్తన గుళికలను తయారు చేసుకోవడం ద్వారా బెట్ట పరిస్థితులలో విత్తనాలు మొలకెత్తడానికి సులభతరం అవుతుందన్నారు. నేలలో వివిధ రకాల మేలు కలిగించే సూక్ష్మజీవుల సంఖ్యను పెంచుట ద్వారా నేలలో కర్బన శాతాన్ని, భూ ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఇన్చార్జులు కృష్ణవేణి, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకటేశ్వర్లు, గ్రామాల రైతు సేవా కేంద్రం గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు,గ్రామాల ప్రకృతి వ్యవసాయ ఐసిఆర్పీలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల్లో అలసత్వం పనికిరాదు :కమిషనర్ చల్లా ఓబులేసు







**ఇద్దరు శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు**

**సమర్థవంతమైన పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలే కీలకం**

**కార్మికులకు పనిముట్లు, హెల్త్ సేఫ్టీ కిట్లు వెంటనే అందించాలి**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

కర్నూలు నగరంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణలో ఎలాంటి అలసత్వం పనికిరాదని, స్వచ్ఛత పనుల్లో మెరుగైన మార్పు తీసుకురావాల్సిందేనని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు స్పష్టం చేశారు. బుధవారం ఆయన కొండారెడ్డి బురుజు వద్ద 1వ శానిటేషన్ డివిజన్‌లో మస్టర్ తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆనంద్ టాకీస్, సంతోష్ నగర్, ముజఫర్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. స్వచ్ఛత పనులు నిర్వహించే సమయంలో డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధుల్లో బదులు వ్యవస్థ అందరికీ వర్తించదని, పక్షవాతం, అంగవైకల్యం ఉన్న వారికి మానవత్వ దృక్పథంతో వెసులుబాటు కల్పించాలన్నారు. విధుల్లో యూనిఫాం తప్పనిసరిగా ధరించాలన్నారు. కార్మికులకు అవసరమైన హెల్త్ కిట్లు, పనిముట్లు త్వరితగతిన అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులను ఆదేశించారు. వాహనాలను కూడా జాప్యం లేకుండా మరమ్మత్తులు చేయాలని, పారిశుద్ధ్యాన్ని సమిష్టి కృషితో గాడిలోకి తీసుకురావాలని సూచించారు. పూల బజార్ వద్ద చెత్తతో అపరిశుభ్రంగా ఉండటం, నిర్వాహకులతో సమన్వయం లోపించడం వంటి కారణాలతో 130వ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి సి. మద్దిలేటికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఆ ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేసి, అనంతరం అక్కడ వాహనం ఏర్పాటు చేయాలని సూచించారు. పూల వ్యర్థాలను ఆ వాహనంలోనే వేయాలని వ్యాపారస్తులకు తెలియజేయాలని, వినకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని ఆదేశించారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో పారిశుద్ధ్యం లోపించకూడదని, సంబంధిత వ్యక్తులతో సమన్వయం చేసుకుని స్వచ్ఛత పాటించాలని సూచించారు. దీనిపై పర్యవేక్షక సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా ఆనంద్ థియేటర్ సమీపంలో ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న పాత దుకాణాల వద్ద అనేక రోజులుగా అపరిశుభ్రత కొనసాగుతున్న నేపథ్యంలో 31వ సచివాలయ శానిటేషన్ కార్యదర్శి కే. సురేష్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగర స్వచ్ఛతలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఇంటింటి చెత్త సేకరణలో సహకరించడం, డ్రైనేజీ కాలువల్లో వ్యర్థాలు వేయకుండా ఉండటం వంటి అంశాల్లో ప్రజలే ప్రధాన పాత్ర పోషించాలని సూచించారు. తడి, పొడి, హానికర వ్యర్థాలను వేర్వేరుగా వర్గీకరించి అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు రమేష్, లోకేష్, రవి, అనిల్, ఎంజల్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల జిల్లాలో పరిశ్రమల విస్తరణకు కలెక్టర్ దిశానిర్దేశం





**నూతన పరిశ్రమలతో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు.**

**పరిశ్రమల స్థాపనతో జిల్లా అభివృద్ధి వేగవంతం - కలెక్టర్ రాజకుమారి.**

**జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మౌలిక వసతులు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో నూతన పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో రాయలసీమ ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూమి, నీరు, విద్యుత్ వంటి మౌలిక వసతులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతంలో పరిశ్రమలు స్థాపిస్తే మార్కెటింగ్ అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయని అన్నారు. పరిశ్రమల శాఖ అధికారులు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల స్థాపనకు చురుకుగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్థానిక పరిస్థితులు, వనరులను దృష్టిలో ఉంచుకొని ఏ రకమైన పరిశ్రమలు స్థాపిస్తే మంచి మార్కెట్ లభిస్తుందో అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. నంద్యాల జిల్లాలో పరిశ్రమల స్థాపనకు దాదాపు ఆరు లక్షల ఎకరాల భూమి అందుబాటులో ఉందని కలెక్టర్ వెల్లడించారు. ముఖ్యంగా బనగానపల్లె, డోన్, బేతంచెర్ల, ప్యాపిలి వంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే అక్కడి యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు (అగ్రి-బేస్డ్ ఇండస్ట్రీస్) ఏర్పాటు చేయడం ద్వారా మరింత ఉపాధి సృష్టి సాధ్యమవుతుందని అన్నారు. ఫ్యాక్టరీలకు అవసరమైన విద్యుత్ సరఫరా సమృద్ధిగా అందించాలనీ, ప్రస్తుతం ఫ్యాక్టరీలకు అందిస్తున్న విద్యుత్ సామర్థ్యంపై పూర్తి వివరాలను సమర్పించాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. నిప్పాన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెంట్ శేఖర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి అనుకూలమైన వనరులు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. సెమీకండక్టర్ పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ స్టోరేజ్ యూనిట్లు మరియు డ్రై పోర్ట్ ఏర్పాటు దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో ఆర్ & బి ఈఈ మదన్ గోపాల్, పరిశ్రమల శాఖ జీఎం మహబూబ్ బాషా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ నాగేశ్వరరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేదల గృహ కల సాకారం

- నల్గొండలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభండ
- శ్రీనివాస కాలనీలో లబ్ధిదారుల ఇల్లు ప్రారంభం
- 50 ఎకరాల్లో ఆధునిక కాలనీల నిర్మాణం
- మరో 10వేల ఇళ్లకు త్వరలో మంజూరు



**నల్గొండ, ఏప్రిల్ 29 పల్లె వెలుగు**

నల్గొండలోని శ్రీనివాస కాలనీలో లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లును మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పేదల సొంతింటి కల నెరవేరడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. నల్గొండ చుట్టుపక్కల సుమారు 50 ఎకరాల భూమిని సేకరించి అత్యాధునిక వసతులతో ఇందిరమ్మ కాలనీలను నిర్మించనున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు నివాస సౌకర్యాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాకు త్వరలోనే మరో 10వేల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందిస్తూ పేదల గృహ నిర్మాణానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను కూడా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గతంలో కేటాయించిన 8 ఎకరాల భూమిని జర్నలిస్టులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందే వరకు తమ కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజా పాలనలో పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న గృహ పథకాలపై ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారు.

# ట్రంప్ ఫొటోతో యూఎస్ పాస్‌పోర్టు



**న్యూయార్క్, ఏప్రిల్ 29 : పల్లె వెలుగు**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్ని సాంప్రదాయాలను బద్దలుకొడుతున్నారు. జూలైలో జరగనున్న అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలను. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అన్ని సాంప్రదాయాలను బద్దలుకొడుతున్నారు. జూలైలో జరగనున్న అమెరికా 250వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని పరిమిత సంఖ్యలో అధ్యక్షుడు ఫొటోతో పాస్‌పోర్టులను విడుదల చేయాలని ట్రంప్ ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. ఆ వార్తలను యూఎస్ విదేశాంగ శాఖ ప్రతినిధి టామీ పిగాట్ ఎక్స్‌లో ధృవీకరించారు. పాస్‌పోర్టు ఫొటోను కూడా పంచుకున్నారు. దానిలో ఒక వైపు పేజీలో స్వాతంత్ర్య ప్రకటన బ్యాక్‌డ్రాపులో ఉండగా... దానిపై ట్రంప్ ఫొటో ఎంబోజ్ చేసి ఉంది. దానికింద బంగారు అక్షరాలతో ట్రంప్ సంతకముంది. రెండో పేజీలో యూఎస్ వ్యవస్థాపక పితామహుల చరిత్రాత్మక ఫొటోను ముద్రించారు. ట్రంప్ థీమ్‌తో ఉన్న పాస్‌పోర్టు కేవలం వాషింగ్టన్‌లో, అదీ కాపీలు ఉన్నంత వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిసింది.దానిలో ఒక వైపు పేజీలో స్వాతంత్ర్య ప్రకటన బ్యాక్‌డ్రాపులో ఉండగా... దానిపై ట్రంప్ ఫొటో ఎంబోజ్ చేసి ఉంది. దానికింద బంగారు అక్షరాలతో ట్రంప్ సంతకముంది. రెండో పేజీలో యూఎస్ వ్యవస్థాపక పితామహుల చరిత్రాత్మక ఫొటోను ముద్రించారు. ట్రంప్ థీమ్‌తో ఉన్న పాస్‌పోర్టు కేవలం వాషింగ్టన్‌లో, అదీ కాపీలు ఉన్నంత వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిసింది.దానిలో ఒక వైపు పేజీలో స్వాతంత్ర్య ప్రకటన బ్యాక్‌డ్రాపులో ఉండగా... దానిపై ట్రంప్ ఫొటో ఎంబోజ్ చేసి ఉంది. దానికింద బంగారు అక్షరాలతో ట్రంప్ సంతకముంది. రెండో పేజీలో యూఎస్ వ్యవస్థాపక పితామహుల చరిత్రాత్మక ఫొటోను ముద్రించారు. ట్రంప్ థీమ్‌తో ఉన్న పాస్‌పోర్టు కేవలం వాషింగ్టన్‌లో, అదీ కాపీలు ఉన్నంత వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిసింది.దానిలో ఒక వైపు పేజీలో స్వాతంత్ర్య ప్రకటన బ్యాక్‌డ్రాపులో ఉండగా... దానిపై ట్రంప్ ఫొటో ఎంబోజ్ చేసి ఉంది. దానికింద బంగారు అక్షరాలతో ట్రంప్ సంతకముంది. రెండో పేజీలో యూఎస్ వ్యవస్థాపక పితామహుల చరిత్రాత్మక ఫొటోను ముద్రించారు. ట్రంప్ థీమ్‌తో ఉన్న పాస్‌పోర్టు కేవలం వాషింగ్టన్‌లో, అదీ కాపీలు ఉన్నంత వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిసింది. కాగా, దేశంలో తొలిసారి అధ్యక్షుడు ట్రంప్ సంతకంతో కరెన్సీని విడుదల చేస్తున్నట్లు ఇప్పటికే ఖజానా శాఖ ప్రకటించిన విషయం తెలిసిందే.

# “ప్రజల బాధలపై ఆనందం అనడం దారుణం”

**రేవంత్ వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపాటు**

**తెలంగాణ భవన్‌లో కల్వకుర్తి నేతల చేరిక**

**రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాల సమస్యలపై తీవ్ర విమర్శలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 29**

తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలు పార్టీల కీలక నేతలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా స్పందిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రజలు ప్రభుత్వాన్ని విమర్శిస్తుంటే తనకు పైశాచిక ఆనందం కలుగుతుందని రేవంత్ రెడ్డి చెప్పడం అత్యంత బాధాకరమని కేటీఆర్ అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను చూసి బాధపడాల్సిన బాధ్యత ఉన్న ముఖ్యమంత్రి, ఆ బాధలనే ఆనందంగా భావించడం అనైతికమని విమర్శించారు. ప్రజల సమస్యలను ప్రతిపక్షాలు ప్రస్తావిస్తే, దాన్ని వ్యక్తిగతంగా తీసుకుని ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. రెండున్నర సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని కేటీఆర్ ఆరోపించారు. గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఘటనలను ప్రస్తావిస్తూ, విద్యార్థుల మరణాలు జరిగినా ప్రభుత్వానికి కనీస స్పందన లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. విద్యార్థుల సమస్యలపై మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశాన్ని ప్రస్తావించారు. బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కోర్టు తీర్పుల కారణంగా విద్యార్థులపై అదనపు భారాలు పడుతున్నా ప్రభుత్వం ముందడుగు వేయడం లేదని విమర్శించారు. దీనివల్ల పేద విద్యార్థుల చదువు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పంటల కొనుగోళ్లు దాదాపు పూర్తిగా నిలిచిపోయాయని, ధాన్యం, మొక్కజొన్న, జొన్నల కొనుగోలు కేంద్రాలు సక్రమంగా ప్రారంభించలేదని ఆరోపించారు. రైతులు తెచ్చిన ధాన్యం రోడ్లపై వర్షాలకు తడుస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు కేటాయించడంలో కూడా ఆలస్యం జరుగుతోందని, బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే కారణంతో కొనుగోళ్లు ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. దీంతో రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. రైతుబంధు నిధులు సమయానికి జమ కావడం లేదని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉన్నాయని కూడా విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే వాటిని స్వీకరించి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉండగా, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా తప్పించుకోవడం సరైంది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. “నేను మారిన మనిషిని” అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, మాటల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల బాధలను అర్థం చేసుకోకుండా వ్యాఖ్యలు చేయడం ఒక ముఖ్యమంత్రికి తగదని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలే తగిన నిర్ణయం తీసుకుంటారని కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు గమనిస్తున్నారని, భవిష్యత్తులో వాటికి తగిన సమాధానం ఇస్తారని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంతో బీఆర్‌ఎస్‌లో చేరికలు కొనసాగుతున్నాయని, క్షేత్రస్థాయిలో పార్టీ బలం పెరుగుతోందని నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉన్నాయని కూడా విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే వాటిని స్వీకరించి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉండగా, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా తప్పించుకోవడం సరైంది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. “నేను మారిన మనిషిని” అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, మాటల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల బాధలను అర్థం చేసుకోకుండా వ్యాఖ్యలు చేయడం ఒక ముఖ్యమంత్రికి తగదని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలే తగిన నిర్ణయం తీసుకుంటారని కేటీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉన్నాయని కూడా విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే వాటిని స్వీకరించి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉండగా, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా తప్పించుకోవడం సరైంది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. “నేను మారిన మనిషిని” అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, మాటల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల బాధలను అర్థం చేసుకోకుండా వ్యాఖ్యలు చేయడం ఒక ముఖ్యమంత్రికి తగదని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలే తగిన నిర్ణయం తీసుకుంటారని కేటీఆర్ అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఉన్నాయని కూడా విమర్శించారు. ప్రభుత్వంపై విమర్శలు చేస్తే వాటిని స్వీకరించి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ఉండగా, ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం ద్వారా తప్పించుకోవడం సరైంది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. “నేను మారిన మనిషిని” అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి, మాటల్లో మాత్రం మార్పు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజల బాధలను అర్థం చేసుకోకుండా వ్యాఖ్యలు చేయడం ఒక ముఖ్యమంత్రికి తగదని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలే తగిన నిర్ణయం తీసుకుంటారని కేటీఆర్ అన్నారు. రాబోయే రాజకీయ పరిణామాల్లో బీఆర్‌ఎస్ మరింత బలంగా నిలుస్తుందని పార్టీ వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

# జర్నలిస్ట్ జగన్మోహన్ రెడ్డిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-బేతంచర్ల జర్నలిస్టుల సంఘం,సిపిఎం, సిపిఐ, బిజెపి,సిఐటియు, ఏ ఐ టి యు సి, మాల మహానాడు, ప్రజా సంఘాల డిమాండ్.**

**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఏప్రిల్ 29) :--**



చిత్తూరు జిల్లా పలమనేరు వి కోట ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని దారుణంగా నరికి చంపిన నిందితుడు తమీమును కఠినంగా శిక్షించాలని బేతంచెర్ల జర్నలిస్టుల సంఘం, ఏపీజేడబ్ల్యుఎఫ్ మండల నాయకులు జి . వేణుగోపాల్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మధు శేఖర్, సిపిఐ మండల కార్యదర్శి భార్గవ్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డి హత్య అత్యంత బాధాకరమని, ఈ ఘటనకు పాల్పడిన వారిని ప్రోత్సహించిన వారిని కఠినంగా శిక్షించాలని నిరసిస్తూ బేతంచర్ల పాత బస్టాండ్ భారత్ బేకరీ సర్కిల్ నందు జర్నలిస్టుల సంఘం వాపక్షాలు, జనసేన బిజెపి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నీ హత్య చేసిన తమీం గతంలో తాను చేస్తున్న ఎర్రచందనం అక్రమ వ్యాపారాన్ని ప్రచురించినందుకు మార్నింగ్ వాకింగ్కు వచ్చిన జగన్మోహన్ రెడ్డినీ హత్య చేయడమే కాకుండా అడ్డుకోబోయిన ప్రజాశక్తి విలేకరిపై కూడా దాడి చేయడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందో లేదో అర్థం కాని పరిస్థితి రాష్ట్రం ఉందని వారి విమర్శించారు. ఒకపక్క సుప్రీంకోర్టు జర్నలిస్టులపై దాడులు చేసిన వారికి ఏడు సంవత్సరాల జైలు 50 వేల జరిమానా అని ప్రకటించిన కూడా ఆంధ్రప్రదేశ్లో ఆ నియమ నిబంధనలు అమలు కాకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వాలకు సమాజానికి వారధి లాంటి జర్నలిస్టులపై అత్యంత దారుణంగా దాడులు చేసి హత్యలు చేస్తున్నటువంటి వారిపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఎటువంటి విచారణ లేకుండా బహిరంగంగా ఉరితీయాలని లేదా ఎన్కౌంటర్ చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి శ్రీ గంధం స్మగ్లర్ తమీం ను, అందుకు ప్రోత్సహించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వై ఎల్లయ్య, సిఐటియు ఉపాధ్యక్షులు బి రామాంజనేయులు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి లంక సుబ్బరాయుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ కుమార్, తిరుమలేష్, జనసేన పార్టీ మండల కన్వీనర్ చల్లా మద్దిలేటి , బిజెపి జిల్లా కార్యదర్శి నాగమోహన్ రెడ్డి, ఆంధ్రజ్యోతి విలేఖరి వెంకటరాముడు, సాక్షి విలేఖరి మదన భూపాల్ నాయుడు, వార్త విలేఖరి వెంకటేశ్వర్ గౌడ్, ఉత్తేజిత విలేకరి సుబ్బరాయుడు, సూర్య విలేకరి నాగ మధు, విశాలాంధ్ర బండరాముడు, మాల మహానాడు జిల్లా నాయకులు బొల్లి మద్దిలేటి, వెంకటరమణ, టింగు, నాగరాజు ప్రజా సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుమ్మర్లకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలి

**“మానవ నాగరికతకు కుమ్మరి తొలి మెట్టు ఆరోగ్యానికి కుండ ఆయువు పట్టు“**

**హైదరాబాద్. ఏప్రిల్ 29. (పల్లె వెలుగు ):**



మానవుడికి వంట నేర్పి మానవ జాతి చరిత్ర నిర్ధారణకు సంస్కృతి‘ వారసత్వ విశేషాల అధ్యయనానికి దోహదపడే కుమ్మర వృత్తి అంతరించే దశకు చేరుకుంది. మానవాళికి వంట వండటానికి వంట పాత్రలు సమకూర్చి మానవ జాతికి శాస్త్రీయ పరిజ్ఞానం అందించి ప్రజారోగ్యాన్ని పర్యావరణ పరిరక్షణకు ప్రతినిధిగా నిలిచిన కుమ్మర వృత్తి కార్మికులు ఉపాధిలేక దుర్భరమైన జీవితాలను వెళ్ళ దీస్తున్నారు. మానవ మనుగడ కుమ్మర వృత్తి మనిషి పుట్టుక ‘పెళ్లి‘ ‘చావు‘ .‘దైవ‘ కార్యక్రమాల్లో కుమ్మర్ల ఉత్పతులు కుండలు‘ గురుగులు‘ వంట కొరకు ఎసులలు ‘అటికెలు నీటి నిల్వకు తొట్టీలు రంజన్లు‘ కధువలు పెళ్ళిళ్ళలో “ఐరేని కుండలు“ వినియోగిస్తారు. కుమ్మర్లవృత్తి మానవ జాతి మనుగడలో ప్రధాన పాత్ర పోషిస్తుందనడంలో అతిశయోక్తిలేదు. చారిత్రక వాస్తవం “మొహంజదారో“ “హరప్పా“ “మసపుటోనియా““ “సింథూ“నాగరికత అధ్యయనాలలో వెల్లడైంది. గృహ ప్రవేశం ప్రభుత్వ భవనాల భూమి పూజ ‘అమ్మవారికి సమర్పించే భోనాలు‘ తెలంగాణ సంస్కృతిని చాటే గోల్కొండ బోనాలు“శుభ“ “దైవ“కార్యక్రమాల్లో కుమ్మరి కుండలు ఉపయోగిస్తారు. మట్టిని నమ్ముకొని పర్యావరణ పరిరక్షణకు కవచంగా నిలిచిన కుమ్మర వృత్తి ఉనికిని కోల్పోయే స్థితిలో వుంది.కుమ్మర్లు కేంద్ర‘ రాష్ట్ర ప్రభుత్వాల నిరాదరణకు గురై కుల వృతుల( మట్టి పాత్రలకు) ఉత్పతులకు గిరాకీ తగ్గటం వల్ల కుమ్మర వృత్తి పై ఆధారపడిన కుమ్మర్లు వృత్తిని వదిలి పట్టణాలకు వలస పోతున్నారు. అల్పవేతనాలకు పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురౌతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 4లక్షల35 వేల జనాభా ఉన్న కుమ్మర్లు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మద్ధత్తు ఇచ్చారు. కుమ్మర్లు తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు. స్వరాష్ట్ర సాధనలో తెగించి కొట్లాడారు. సకల జనుల సమ్మె ‘ మిలియన్ మార్చ్ లో కుమ్మర్లు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. చాలా మంది కుమ్మర్లు గ్రామ ‘మండల జిల్లా స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో వివిధ హోదాల్లో కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో సేవలు అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను క్షేత్ర స్థాయిలో ప్రజలవద్దకు చేర్చి పార్టీ పట్ల ప్రజల విశ్వాసాన్ని సమీకరించడంలో గణనీయమైన కృషి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై 10 సంవత్సరాలు గడిచినా గత ప్రభుత్వం కుమ్మర్లకు చట్టసభల్లో నామినేటెడ్ పదవులు ఇవ్వలేదు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికీ కుమ్మర కులస్థులు చట్ట సభల్లో నేటికి ప్రవేశించలేదు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల్లో చట్ట సభల్లో ప్రవేశం లేని కులాలకు నామినేటెడ్ పదవులు ఇస్తామన్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ‘ రేవంత రెడ్డి హామీతో కుమ్మర్లు కోటి ఆశలు పెట్టుకున్నారు.నామినేటెడ్ పదవుల్లో కుమ్మర్లకు రాజకీయ పార్టీలు అవకాశం కల్పించక పోవడం వల్ల రాజ్యాధికారం లోవాటా కుమ్మర్లకు దక్కలేదు. కుమ్మర్లను బీ ‘సీ “బి“ జాబితాలోచేర్చినప్పటికీ ఆశించిన విధంగా కుమ్మర్ల సామాజిక ‘ఆర్థిక ‘రాజకీయ వికాసం జరుగలేదు. నేటి వరకు కుమ్మర్లకు రాష్ట్రం నుండి అసెంబ్లీ ‘లోకసభ ‘రాజ్యసభ‘ కౌన్సిల్ సభ్యులుగా ఒక్కరికి కూడా అవకాశం రాలేదు.ఉత్తరాది రాష్ట్రాల్లో కుమ్మర్లను ప్రజాపతి ‘కుమార్ ‘కుంభార్ ‘ కుమావత్ ‘ కుంభాకార్ అనే పేర్లతో పిలుస్తారు.ఒకే దేశం ఒకే రాజ్యాంగం ఒకే చట్టం ఒకే రిజర్వేషన్ అంటూ చెబుతున్న నాయకులకు ఉత్తర‘ దక్షిణ ‘భారత దేశ ప్రాంతాల మధ్య వివక్ష చూపడం వల్ల ప్రభుత్వాలు పార్టీలు అవలంబిస్తున్న దంద్వ వైఖరి వల్ల తెలుగు రాష్ట్రాలలో ఉన్న కుమ్మర్లు చట్ట సభల్లో ప్రవేశానికి నోచుకోలేదు.కుమ్మర్లను “ఎమ్మెల్సీ“ ‘కార్పొరేషన్స్ కు ఛైర్మెన్ పదవుల్లో నామినేట్ చేయక పోవడం వల్ల రాజ్యాధికారం కుమ్మర్లకు అందని ద్రాక్ష అయ్యింది. గతంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన మిషన్ కాకతీయ వల్ల చెరువుల్లో‘ ‘కుంటల్లో మట్టి తవ్వకం వల్ల కుండలు చేయడానికి ఉపయోగించే బంక మట్టి కొరత ఏర్పడింది. మట్టి లభించే చెరువులు‘ కుంటలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల కబ్జాల్లోకి వెళ్ళటం వల్ల ఉచితంగా లభించే మట్టికి డబ్బులు చెల్లంచే పరిస్థితి వచ్చింది. కుంటల్లో చెరువుల్లో కుమ్మర్లకు ఉచితంగా మట్టి లభించే ప్రభుత్వ ఉత్తర్వులు అమలు చేయాలి.కుమ్మర్ల రెండు రకాలుగా నష్టపోయారు. కుండలు ‘వంట పాత్రలకు కావలసిన ముడి సరుకు మట్టి కొరత ఒక వైపు మార్కెట్లో గిరాకీ తగ్గడం మరో వైపు సమస్యలుగా పరిణమించి కుమ్మర వృత్తి కుదేలైంది. “కులవృత్తిని మించింది లేదు గువ్వల చెన్న“ అన్న నానుడి కుల వృత్తిని వదిలిందే మిన్న అనేది నేడు విధానమైంది.ఉత్తరాది రాష్ట్రాల్లో కుమ్మర్లు ఎ‘ఎస్సీ ఎస్ ‘టి జాబితాలో వుండడం వల్ల అనేక రాజకీయ అవకాశాలు వచ్చాయి.అనేక మంది కుమ్మర్లు శాసన సభ్యులుగా ఎం‘పి ‘లుగా ‘శాసన మండలి సభ్యులుగా ‘మంత్రులుగా తమ ప్రతిభను చాటుతున్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు చట్ట సభల్లో అవకాశం రాలేదు. ఐ ‘ఎ ‘ఎస్ ‘ఐ‘పి‘ ఎస్ అధికారులుగా అవకాశం రావడం లేదు. తెలంగాణ ఉద్యమంలో కుమ్మర్లు తమ “సారే “కుల వృత్తులు ప్రదర్శిస్తూ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేశారు.అరెస్ట్ అయ్యిలాఠీ దెబ్బలు తిని జైళ్లకు వెల్లారు.తెలంగాణలో కాంగ్రెస్ అద్వర్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం ఇతర కుల వృత్తులకు ఆదుకున్నట్లే కుమ్మరవృత్తి దారులను ఆదుకోవాలి. కుమ్మర్ల సంక్షేమ చర్యలు చేపట్టాలి.ప్రతి మండల జిల్లా కేంద్రంలో అధునాతన పాటరీ కలంకారీ ఉత్పత్తి కేంద్రాలను “స్కిల్ డెవలప్మెంట్ “ప్రోగ్రాం ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి.కుమ్మర వృత్తి అభివృద్ధికి మౌలిక వసతులు “వాము“ బట్టీల కొరకు ఉచితంగా స్థలం సమకూర్చాలి.మట్టి సేకరణ వాము కాల్చుడానికి పోరుక అడవినుండి కలప ఉచితంగా పొందడానికి ప్రభుత్వం జారీ చేసిన “జీ‘వో“ లు అమలు చెయ్యాలి.వాము‘ కొరకు కుండల‘ బట్టి కొరకు ‘షేడ్ కొరకు ప్రభుత్వం ఉచితంగా భూమి కేటాయించాలి.ప్రభుత్వం విధించే “సీవరేజ్ సేస్ “వృత్తి పన్ను నుండి కుమ్మర .ప్రభుత్వం ఎండోమెంట్స్ శాఖ ద్వార గ్రామదేవాలయలలో( పోచమ్మ ‘మైసమ్మ‘ గ్రామ దేవతలు) కుమ్మర కులస్తులను పూజారులుగా నియమిస్తూ జీ ‘వో.జారీ చెయ్యాలి.కుమ్మర వృత్తిదారులు పెన్షన్ సౌకర్యం కల్పించాలి. కుమ్మర వృత్తి దారులకు ఉచితంగా విద్యుత్తుతో నడిచే సారి( ఆదునిక పరికరం) ఇవ్వాలి.రాష్ట్ర ప్రభుత్వం కుమ్మర్ల సమగ్రాభివృద్ధికి ఆర్థిక వికాసానికి వృత్తి నైపుణ్య అభివృధి దోహదపడే “కుమ్మర / శాలివాహన ఫైనాన్స్ ఫెడరేషన్ కు రూ“ “2000 కోట్ల బడ్జెట్ కేటాయించాలి. కుమ్మర ఫైనాన్స్ ఫెడరేషన్ ను పునరుద్ధరించి ఫెడరేషన్ కు ఛైర్మెన్‘ మరియు అన్నిజిల్లాకు ప్రాతినిధ్యం ఇస్తు పాలక వర్గాన్ని నియమించి కుమ్మర్లలో ‘ఆత్మ గౌరవాన్ని“ పెంపొందించాలి. కుమ్మర్ల సమస్యల పరిష్కారంకోసం కుమ్మర్లలో నాయకత్వాన్ని ప్రోత్సహించే వాతావరణం కల్పించే చర్యలు తీసుకోవాలి.కుమ్మర్లకు కార్పొరేషన్ పదవుల్లో నామినేట్ చేసి రాజ్యాధికారంలో భాగ స్వాములను చేయాల్సిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయనైనది.నేదునూరి కనకయ్యరాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ కుమ్మర సంఘం 880/2014హైదరాబాద్ కొల్లూరి అనిల్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ కుమ్మర సంఘం 880/2014హైదరాబాద్.

# మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలంలో నిర్వహించిన సమావేశంలో శక్తి ఆప్ గురించి మహిళలకు సీఐ జయరాం, మరియు గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళా ల గురించి అమ్మ కడుపులో దాచాలంటే ఆడపిల్లకు కష్టంగా మారింది.. ఇక పుట్టాక అడుగు వేస్తే ఆపద.. గడియగడియకో గండం.. నిమిషానికోసారి తనని తాను చూసుకొని బతికున్నానని నిర్ధారించుకునే పరిస్థితులు.. అలాంటి ఆడవారి కోసం ప్రత్యేక చట్టాలున్నాయి. అవేంటో ప్రతి అమ్మాయి తెలుసుకోవాల్సిందే. లైంగిక దాడికి గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారా..? ఒకవేళ నిందితుడు ఏ బడాబాబు కొడుకైతే చిన్నచిన్న సెక్షన్ల ప్రకారం ఏదో ఒక కేసు వేస్తారు. నిందితుడు ఈజీగా తప్పించుకుంటాడు. అలా జరగకుండా ఉండాలంటే ఏ నేరానికి ఏ శిక్ష పడాలి అనేది తెలిసుండాలి. చదువుకుందామని కాలేజీకి వెళ్తే దారి నిండా కామాంధులే. వైద్యం కోసం దవాఖానకు వెళ్తే ఒంట్లో ఉన్న రోగాన్ని చూడాల్సిన డాక్టరు ఒంటినే చూస్తున్నాడు. చొరవ తీసుకొని చికిత్స పేరుతో తాకుతాడు. టీచర్, డాక్టర్, స్టూడెంట్, తోటి ఉద్యోగి.. ఇలా ఆడదంటే అందరి కళ్లు కామంతో మూసుకుపోయాయి. ఆఖరుకు కన్న తండ్రి కూడా కాలయముడై కాటేస్తుంటే స్త్రీకి సమాజంలో రక్షణ ఎక్కడిది? అందుకే వారి కోసం ప్రత్యేక చట్టాలు పుట్టాయి. ఏ చట్టం ఏం చెబుతుందో ఏ సందర్భంలో ఎలాంటి చట్టం వర్తిస్తుందో ప్రతి అమ్మాయి తెలుసుకోవాల్సిన బాధ్యత ఉంది. అప్పుడే తమకు జరిగిన అన్యాయం గురించి గట్టిగా అడగగలుగుతారు. గొంతు విప్పి గర్జించగల్గుతారు. మహిళల కోసం ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా.. ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. పుట్టక ముందే భ్రూణ హత్యలు.. పుట్టిన తర్వాత వివక్షలు.. మగువల జీవితాలను నరకప్రాయం చేస్తున్నాయి. ఆడ పిల్ల అంటేనే ఆర్థిక గుదిబండగా భావిస్తున్నారు.. ఆడదానిలో కొందరు విలాస వస్తువును చూస్తున్నారు.. మరి కొందరు ప్రేమ పేరుతో వంచన చేస్తున్నారు. సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక కథనం.. ఏ నేరానికి ఏ శిక్ష..? సెక్షన్ 100–ఆత్మరక్షణకు, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే తప్పు లేదు. ఆ సమయంలో సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. లి 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానలో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజమాన్యం మీద కేసు వయవచ్చు. లి 228(ఏ) సెక్షన్ – లైంగికదాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించకూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు లి 354 సెక్షన్ – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమానపర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద.. 18ఏళ్లలోపు ఉన్న యువతితో సెక్సులో పాల్గొంటే అది చట్టరీత్యా వ్యతిరేకం. ఒకవేళ ఆమె ఇష్ట ప్రకారమే చేసినా సదరు పురుషుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష పడుతుంది. 376 సెక్షన్ కింద వైద్యం కోసం వచ్చిన మహిళను లైంగిక వేధింపులకు గురిచేస్తే వారిపై చర్య తీసుకునేందుకు ఈ సెక్షన్ ఉపయోగపడుతుంది. ఈ సెక్షన్ కింద కేసు చేస్తే రెండు నెలల్లో విచారణ చేసి తీర్పు ఇవ్వాలి. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ శారీరకంగా, మానసికంగా హింసించినా, అందుకు ప్రేరేపించినా.. ప్రోత్సహించినా ఈ సెక్షన్ కింద కేసు వేయవచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. 509సెక్షన్ – మహిళలతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. లి రోడ్డు మీద నడుస్తుంటే, బస్టాప్‌లో, ఇంకెక్కడైనా ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష పడుతుంది. లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఎవరైనా ఉద్దేశ పూర్వకంగా వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. మీరు పనిచేసే ప్రదేశాల్లో మీ తోటి ఉద్యోగులు గానీ, మీ బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం 100/112 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బందికరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలు ఈ మధ్య బాగా పెరిగాయి. ఇలాంటి సంఘటనలు మీకు ఎదురైతే సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. లి ఒక మహిళను దౌర్జన్యంగా, బలప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా (ఓశీఎజూవశ్రీశ్రీఅఅస్త్ర ష్ట్రవత్‌ శీ ఎవ ఖుఎవఎ) ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3–7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబంధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా (జశీఎవబతీఅంఎ) 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. ఆ వ్యక్తి తిరిగి అదే నేరానికి పాల్పడితే మూడేళ్ల నుంచి ఏడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద శిక్ష పడి అవకాశం ( గర్భంలోని శిశువు (నబఅఎెఎ బఅఏశీతీఅ ఎష్ట్రఅశ్రీఎ) మరసెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. అపరిచిత వ్యక్తుల నుంచి కాల్స్ వచ్చిన ఏపీకే ఎంబికి అటువంటి ప్రైవేట్ ఆపిల్ ద్వారా లింకులు వచ్చిన వాటిని సంబంధిత ఫోన్పే కాదాల నుంచి నగదు కచ్చితంగా బదిలీ అయిపోతుందని భరించారు వీటివల్ల నష్టపోయేది కథదారులే ఇది గుర్తుంచుకొని వెలగాలని ఆయన సూచించారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుంది. లి స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలా.. ఒకటి కాదు.. రెండు కాదు.. ఇలాంటి చట్టాలు రాజ్యాంగంలో ఎన్నో ఉన్నాయి. అవన్నీ మహిళలు తెలుసుకోవాలి. మీ చుట్టూ జరిగే సంఘటనలపై మౌనంగా ఉండకండి.. గొంతు విప్పి మాట్లాడండి.. మీ మీద జరిగే దాడులను ఉపేక్షించకండి.. ఇది మాట్లాడాల్సిన సమయం.. మౌనంగా ఉంటే కుదరదు. కేవలం మహిళలే కాదు.. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. రాజ్యాంగంలో స్త్రీల రక్షణ నిబంధనలు.. లి 14వ నిబంధన ప్రకారం అందరూ సమానమే. లి 15(1) ప్రకారం స్త్రీ, పురుష వివక్ష చూపరాదు. లి 15(3) ప్రకారం స్త్రీల సంక్షేమం కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి. లి 16(2) ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో లింగభేదం చూపించరాదు. లి 19 ప్రకారం స్త్రీ, పురుషుల వ్యక్తిగత స్వేచ్ఛ హరించరాదు. లి 23 ప్రకారం మనుషులతో బలవంతంగా వ్యాపారం, వెట్టిచాకిరీ నిషేధం. లి 39(ఏ) ప్రకారం స్త్రీ, పురుషులందరికీ సమానమైన జీవనభృతి, హక్కులు కల్పించాలి. లి 39(బీ) ప్రకారం స్త్రీ, పురుషులకు సమానమైన పనికి సమాన వేతనం ఇవ్వాలి. లి 42 ప్రకారం స్త్రీలకు ప్రసూతి సౌకర్యం కల్పించాలి. 51(ఏ,సీ) స్త్రీల గౌరవానికి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలినీ వర తెలిపారు, ఈ కార్యక్రమంలో గడివేముల మండల మహిళా సమైక్య గౌరవ సలహాదారులు బత్తుల సుభద్ర రెడ్డి, వెలుగు ప్రాజెక్ట్ మేనేజర్ ఏ ,జ్యోతి, జెఎస్డబ్ల్యు సి ఎస్ ఆర్ టీం విజయలక్ష్మి మేడం, మహిళా సి సి . మహబూబి,గడివేముల మహిళా పోలీస్లు , అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, సంబంధిత మహిళ లు పాల్గొన్నారు..

# పదో తరగతి ఫలితాలు విడుదల
# 95.15 శాతం ఉత్తీర్ణత

**బాలికలే మరోసారి ఆధిపత్యం**

**ములుగు జిల్లాకు తొలి స్థానం**

**వాట్సాప్ ద్వారా ఫలితాల సౌకర్యం**

**హైదరాబాద్, ఏప్రిల్ 29**




తెలంగాణలో పదో తరగతి పరీక్షల ఫలితాలను అధికారికంగా విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 95.15 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఫలితాలను సీనియర్ నేత కే కేశవరావు ప్రకటించారు. ఎప్పటిలాగే ఈసారి కూడా ఫలితాల్లో బాలికలే పైచేయి సాధించారు. బాలికలు 96.26 శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, బాలురు 94.07 శాతంతో కొంత వెనుకబడ్డారు. మార్చి 14 నుంచి ఏప్రిల్ 13 వరకు జరిగిన ఈ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5 లక్షల 28 వేల 239 మంది విద్యార్థులు హాజరయ్యారు. జిల్లాల వారీగా చూస్తే ములుగు జిల్లా 99.30 శాతంతో రాష్ట్రంలోనే అత్యధిక ఉత్తీర్ణత సాధించి మొదటి స్థానంలో నిలిచింది. మరోవైపు హైదరాబాద్ జిల్లా 89.23 శాతంతో అత్యల్ప ఉత్తీర్ణతతో చివరి స్థానంలో నిలిచింది. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 99.10 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషంగా మారింది. మీడియం వారీగా ఫలితాలను పరిశీలిస్తే ఆంగ్ల మాధ్యమ విద్యార్థులు 95.86 శాతంతో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచారు. తెలుగు మాధ్యమంలో 89.14 శాతం, ఉర్దూ మాధ్యమంలో 86.71 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది విద్యాశాఖ రెండు కీలక మార్పులు చేసింది. గతంలో మాదిరిగా గ్రేడ్‌ల బదులు, ఈసారి సబ్జెక్టుల వారీగా మార్కులను వెల్లడించారు. అదేవిధంగా విద్యార్థుల సౌలభ్యం కోసం తొలిసారిగా వాట్సాప్ ద్వారా ఫలితాలను తెలుసుకునే సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. విద్యార్థులు తమ ఫలితాలను తెలుసుకోవడానికి 80969 58096 నంబర్‌కు "హాయ్" అని సందేశం పంపితే సరిపోతుంది. అంతేకాకుండా అధికారిక వెబ్‌సైట్లలో కూడా మార్కుల మెమోలను పరిశీలించవచ్చని అధికారులు తెలిపారు. ఫలితాలపై రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం రేపటి నుంచి మే 15 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అదనపు పరీక్షలను జూన్ 5 నుంచి 12 వరకు నిర్వహించనుండగా, పరీక్ష ఫీజు చెల్లింపునకు మే 14 చివరి తేదీగా నిర్ణయించారు.

# వినతులు ప్రజల వంతు పరిష్కారం
# నా వంతు: రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**బాధితులకు బాసటగా ప్రజా దర్బార్ వినతులపై ప్రజల్లోకి**

**ప్రజా సమస్యలను ప్రజల మధ్యే పరిష్కరించేందుకు ప్రజల్లోకి వెళ్లారు.**





**సూర్యాపేట ఏప్రిల్ 29**

వినతులు ప్రజల వంతు పరిష్కారం నా వంతు అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు . బుధవారం జిల్లా కేంద్రంలోని 29వ వార్డు తాళ్లగడ్డ ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల వెనుక భాగంలో ఉన్న వివాదాస్పద భూమిని ప్రజల విన్నపం మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది , మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న ప్రజల నుంచి అభిప్రాయాలు తెలుసుకొని తగిన విచారణ చేసి చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రజల విన్నపాన్ని మన్నించి తమ సమస్యను పరిష్కరించేందుకు భూమి వద్దకు వచ్చిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు. ఆయనతోపాటు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# దేవనకొండ సమస్యలపై లోకేష్‌కు వినతి: తక్షణ పరిష్కారానికి హామీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



మంగళగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ దేవనకొండ మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి శాంతి కుమార్ కాకర్ల మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో దేవనకొండ మండలంలో నెలకొన్న పలు జటిలమైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తూ వినతిపత్రం సమర్పించారు. దేవనకొండ మండలంలో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలు లేకపోవడం వల్ల పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని శాంతి కుమార్ వివరించారు.గతంలో ఉన్న బీసీ హాస్టల్ మూతపడటం.మధ్యలోనే ఆగిపోయిన ఉర్దూ పాఠశాల భవన నిర్మాణం.క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా ప్లే గ్రౌండ్ లేకపోవడం వంటి అంశాలను లోకేష్ వివరించి, కొత్త విద్యాసంస్థల ఏర్పాటుకు చొరవ చూపాలని కోరారు.ఆరోగ్యానికి పొంచి ఉన్న ముప్పు – యురేనియం ప్రభావం:మండలంలోని కొన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ముఖ్యంగా నీటిలో యురేనియం స్థాయిలు ప్రమాదకరంగా పెరిగిపోతున్నాయని వినతిపత్రంలో పేర్కొన్నారు."ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన ప్రమాణాల కంటే ఎక్కువగా నీటిలో హానికర పదార్థాలు ఉండటం వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటోంది. తక్షణమే శుద్ధమైన తాగునీటిని అందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలి" అని ఆయన విన్నవించారు.మౌలిక సదుపాయాల కల్పన:మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్లు, అస్తవ్యస్తమైన డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, ప్రాథమిక వసతుల కల్పనలో దేవనకొండను ప్రత్యేకంగా పరిగణించాలని కోరారు.స్పందించిన నారా లోకేష్:మండల సమస్యలను సావధానంగా విన్న నారా లోకేష్ గారు సానుకూలంగా స్పందించారు. వెనుకబడిన మండలాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని, దేవనకొండ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల ద్వారా తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నేతలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయ ప్రవేశాన్ని నాస్తికులు హక్కుగా ఎలా కోరగలరు: సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 29:**

ఉత్తర భారతదేశానికి చెందిన నాస్తికుడు దక్షిణాదిన ఉన్న శబరిమల ఆలయంలోకి ప్రవేశించే హక్కును ఎలా కోరగలరు అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఉత్తర భారతదేశానికి చెందిన నాస్తికుడు దక్షిణాదిన ఉన్న శబరిమల ఆలయంలోకి ప్రవేశించే హక్కును ఎలా కోరగలరు అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆలయ ప్రవేశ హక్కుకు సంబంధించిన అంశాన్ని నిర్ణయించేటప్పుడు ఆ హక్కును కోరుతున్నది భక్తుడా.. లేక నాస్తికుడా అనే విషయాన్ని కూడా పరిశీలించాల్సి ఉంటుందని పేర్కొంది. కనకదుర్గ అనే ఇద్దరు మహిళల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న.. 'ఆలయ ప్రవేశ హక్కును ఎవరు కోరుతున్నారు? ఒక భక్తురాలా లేక ఎవరి ప్రోద్బలంతోనో ఒక నాస్తికురాలా? ఈ ఆలయంతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి ఉత్తర భారతదేశంలో ఎక్కడో ఉండి ఆలయ ప్రవేశాన్ని కోరుతున్నారు.కనకదుర్గ అనే ఇద్దరు మహిళల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న.. 'ఆలయ ప్రవేశ హక్కును ఎవరు కోరుతున్నారు? ఒక భక్తురాలా లేక ఎవరి ప్రోద్బలంతోనో ఒక నాస్తికురాలా? ఈ ఆలయంతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి ఉత్తర భారతదేశంలో ఎక్కడో ఉండి ఆలయ ప్రవేశాన్ని కోరుతున్నారు.కనకదుర్గ అనే ఇద్దరు మహిళల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న.. 'ఆలయ ప్రవేశ హక్కును ఎవరు కోరుతున్నారు? ఒక భక్తురాలా లేక ఎవరి ప్రోద్బలంతోనో ఒక నాస్తికురాలా? ఈ ఆలయంతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి ఉత్తర భారతదేశంలో ఎక్కడో ఉండి ఆలయ ప్రవేశాన్ని కోరుతున్నారు.శబరిమలతో సహా మతపరమైన ప్రదేశాల్లో మహిళల ప్రవేశంపై వివక్షకు సంబంధించిన పిటిషన్లపై విచారణ సందర్భంగా 9మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యాలు చేసింది. ఈ పిటిషన్లపై బుధవారం నాటి విచారణలో భాగంగా 2018నాటి తీర్పును సమర్థిస్తున్న బిందు, కనకదుర్గ అనే ఇద్దరు మహిళల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపించారు. ఈ సందర్భంగా జస్టిస్ నాగరత్న.. 'ఆలయ ప్రవేశ హక్కును ఎవరు కోరుతున్నారు? ఒక భక్తురాలా లేక ఎవరి ప్రోద్బలంతోనో ఒక నాస్తికురాలా? ఈ ఆలయంతో ఏమాత్రం సంబంధం లేని వ్యక్తి ఉత్తర భారతదేశంలో ఎక్కడో ఉండి ఆలయ ప్రవేశాన్ని కోరుతున్నారు. దీన్ని కూడా మనం పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది' అని పేర్కొన్నారు.

# సీనియర్ రచయిత తెలిదేవర భాను మూర్తి కన్నుమూత

**పల్లె వెలుగు**



తెలంగాణ నుడికారానికి వన్నెలద్దిన రచయిత, సీనియర్ జర్నలిస్టు తెలిదేవర భానుమూర్తి(73) ఇకలేరు. గుండెపోటుతో హైదరాబాద్ మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని. తెలంగాణ నుడికారంలో కవిత్వం, కథా, వ్యంగ్య రచనలు తెలంగాణ నుడికారానికి వన్నెలద్దిన రచయిత, సీనియర్ జర్నలిస్టు తెలిదేవర భానుమూర్తి(73) ఇకలేరు. గుండెపోటుతో హైదరాబాద్ మల్కాజిగిరి ఆనంద్‌బాగ్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. భానుమూర్తి సొంతూరు యాదాద్రి జిల్లా భువనగిరి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఏ తెలుగు పూర్తి చేశారు. ఉమ్మడి ఏపీ వాణిజ్యపన్నుల శాఖలో కొన్నాళ్లు పనిచేశారు. అక్కడి రంగంలో అడుగుపెట్టారు. 'ఉదయం' దినపత్రిలో 'పలుకుబడి', 'చల్నేదో బాల్‌కిషన్' శీర్షికల ద్వారా భానుమూర్తి రాసిన వ్యాసాలు తెలుగు పాఠకుల ఆదరణ పొందాయి. తెలంగాణ అస్తిత్వ సోయి వ్యాప్తికి ముందే ఈ నేల నుడికారంలో విస్తృత రచనలు చేసిన ఘనత తెలిదేవర భానుమూర్తి సొంతం. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నందుకుగాను నల్లగొండ జైల్లో కొద్దిరోజులు శిక్ష అనుభవించారు. తెలంగాణ భాషలో 'ఊరోల్లు' కవితాసంకలనం, 'నెమ్లీక', 'ఆక్సిజన్ బార్', 'గులేర్' కథాసంపుటాలు, 'లత్కోర్‌సాబ్' వ్యంగ్య నవల తదితర రచనలు తెలుగు సాహిత్యంలో తెలిదేవరకు ప్రత్యేక స్థానాన్ని కల్పించాయి. పలు పత్రికల్లో రాసిన హాస్య, వ్యంగ్య వ్యాసాలు 'గిల్లిదండ', 'పలుకుబడి', 'చల్నేదో బాలకిషన్' పేరుతో పుస్తకాలుగా ప్రచురితమయ్యాయి. రచయితలు మందలపర్తి కిషోర్, మెహక్ హైదరాబాదీ, కవి యార్లగడ్డ రాఘవేంద్రరావుతో పాటు పలువురు కవులు, రచయితలు, పాత్రికేయులు మల్కాజిగిరి విమలాదేవి నగర్‌లోని స్వగృహంలో భానుమూర్తి భౌతికకాయాన్ని సందర్శించి, నివాళులు అర్పించారు. గురువారం ఉదయం11 గంటలకు మల్కాజిగిరిలోని స్థానిక శ్మశానవాటికలో భానుమూర్తి అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారులు అరుణ్‌తేజ్, చైతన్య తెలిపారు.

# శ్రీగంధం మాఫియా చేతిలో జర్నలిస్ట్ హత్య దారుణం










**కోసిగిలో ఏపీయూడబ్ల్యూజే భారీగా ధర్నా...**

**నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి:ఏపీయూడబ్ల్యూజే డిమాండ్**

**కోసిగి తహసిల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టుల నిరసన**

**రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు వినతి పత్రం అందజేత**

**పల్లెవెలుగు కోసిగి:**

చిత్తూరు జిల్లా వీ.కోట ఆంధ్రజ్యోతి విలేకరి జగన్మోహన్ రెడ్డి హత్యను ఖండిస్తూ, నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కోసిగి మండల ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించారు. యూనియన్ మండల అధ్యక్షుడు వి.షబ్బీర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.నిజాలు రాస్తే చంపేస్తారా? ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జిల్లా సహాయ కార్యదర్శి బి.హనుమేష్,తాలూకా ఉపాధ్యక్షుడు శ్రీరామ్,మండల అధ్యక్షులు షబ్బీర్ మాట్లాడుతూ..సమాజంలో జరుగుతున్న అక్రమాలను ఎండగట్టడమే జర్నలిస్టుల తప్పా అని ప్రశ్నించారు. చిత్తూరు జిల్లాలో చెలరేగిపోతున్న శ్రీగంధం మాఫియా ఆగడాలపై జగన్మోహన్ రెడ్డి ధైర్యంగా వార్తలు రాశారని,ఆ కక్షతోనే ఆయన్ని పాశవికంగా హతమార్చారని ఆరోపించారు. ఒక విలేకరిపై దాడి జరగడం అంటే అది ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన డిమాండ్లు:– జగన్మోహన్ రెడ్డి హత్య వెనుక ఉన్న అసలు సూత్రధారులను, పాత్రధారులను వెంటనే అరెస్ట్ చేయాలి.విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టుల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణమే "జర్నలిస్టుల రక్షణ చట్టం" తీసుకురావాలి.మృతి చెందిన జర్నలిస్ట్ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి,భారీ ఆర్థిక సహాయం అందించాలి. ధర్నా అనంతరం జర్నలిస్టుల బృందం తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శ్రీరాములకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు రక్షణ కల్పించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు ప్రదీప్ కుమార్,మహమ్మద్ యూసఫ్,జీవన్,రంగస్వామి, లక్ష్మన్న,మండల ఉపాధ్యక్షులు మహమ్మద్,ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

# మామిడి రైతులను కూటమి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

## -పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

వెల్దుర్తి మండలం లక్ష్మీ నగరం గ్రామంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మామిడి రైతులను పరామర్శించారు. గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు దాదాపుగా లక్ష రూపాయల వరకు పెట్టుబడి ఖర్చు అవుతుండగా, ప్రస్తుతం కనీసం 30 వేల రూపాయలు కూడా తిరిగి రావడం లేదని వాపోయారు. ఈ సీజన్‌లో పూతరాలిపోవడం, వాతావరణ మార్పుల కారణంగా సరైన దిగుబడి రాకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్‌లో 20 కేజీల మామిడి బాక్స్ ధర కేవలం 300400 రూపాయలకే పరిమితమైందని, గత ప్రభుత్వ కాలంలో అదే బాక్స్‌కు 1500 నుంచి 2000 రూపాయల వరకు ధర లభించేదని గుర్తుచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నపుడు రైతు సంతోషంగా ఉన్నడని, ప్రతి పంటకి మద్దతు ధర కల్పించి రైతుకు అండగా ఉన్నాడు.ఇప్పుడు ఉన్న కూటమి ప్రభుత్వంలో రుతు పడరాని పాట్లు పడుతున్నాడు. లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టిన ఆరు కాలం కష్టపడి పని చేసిన తీవ్ర నష్టాలు చవిచూస్తున్నరని,మామిడి రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు పెట్టిన పెట్టుబడికి కూడా గిట్టుబాటు లేకపోవడం బాధాకరమని, ఇది రైతు వ్యవస్థకు ప్రమాదకరమని పేర్కొన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వంలో రైతులకు ముందస్తు చర్యలతో గిట్టుబాటు ధర కల్పించి వ్యవసాయాన్ని



ప్రోత్సహించామని తెలిపారు. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వంలో రైతులు కరువు, ధరల పతనం, ప్రకృతి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఇక మామిడి పంట గురించి మాట్లాడుతూ, మామిడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమైన వాణిజ్య పంటలలో ఒకటిగా ఉండి వేలాది మంది రైతులకు ఉపాధిని కల్పిస్తుందని పేర్కొన్నారు. సరైన నిల్వ సదుపాయాలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఎగుమతి అవకాశాలు పెంచితే రైతులకు మరింత లాభం చేకూరుతుందని సూచించారు. అలాగే మామిడి పంటకు సంబంధించి శాస్త్రీయ పద్ధతులు, సమయానికి ఎరువులు, నీటి నిర్వహణ వంటి అంశాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తే దిగుబడులు పెరిగి రైతుల ఆదాయం మెరుగుపడుతుందని తెలిపారు. వైఎస్ఆర్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షమీర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

# మానసిక దాస్యం నుంచి విముక్తి ఎప్పుడు

పల్లె వెలుగు, ఏప్రిల్ 29

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏప్రిల్ 18న జాతి నుద్దేశించి ప్రసంగించారు. మన ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజకీయ స్థానంలో ఉన్న నాయకుడు ప్రధానమంత్రి. కనుకనే మనలో చాలా మందికి ఆ ప్రభావదాయక. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏప్రిల్ 18న జాతి నుద్దేశించి ప్రసంగించారు. మన ప్రజాస్వామ్యంలో అత్యున్నత రాజకీయ స్థానంలో ఉన్న నాయకుడు ప్రధానమంత్రి. కనుకనే మనలో చాలా మందికి ఆ ప్రభావదాయక వ్యక్తి ప్రసంగం ఒక అత్యవసరమైన సందేశాన్ని సూచిస్తుంది. రాష్ట్రపతి కూడా కొన్ని సందర్భాలలో జాతి నుద్దేశించి ప్రసంగిస్తారు. అయితే అవి కేవలం లాంఛన ప్రాయంగా చేసే ప్రసంగాలే. ప్రధానమంత్రి ప్రసంగాలు భిన్నమైనవి. దేశం ఒక సంక్షోభం ముంగిట ఉన్నప్పుడో లేదా దేశ పౌరులలో ప్రతి ఒక్కరి జీవితాన్ని ప్రభావితం చేసే విధాన నిర్ణయం తీసుకున్నప్పుడో ప్రధానమంత్రి జాతి జనుల నుద్దేశించి ప్రసంగిస్తారు. పెద్ద విలువగల కరెన్సీ నోట్లను రద్దు చేస్తున్న విషయాన్ని నవంబర్ 8, 2016 రాత్రి ఎనిమిది గంటల సమయంలో దేశ ప్రజలకు ప్రధానమంత్రి తెలియజేయడాన్ని, అలాగే మార్చి 24, 2020న దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ అమలుపరుస్తున్నట్టు ప్రకటించడాన్ని ఎవరు మరచిపోగలరు? ఈ కారణంగానే ప్రధానమంత్రి జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తున్నారంటే ఆ ప్రసంగ విషయానికి ఎంతో ప్రాధాన్యముంటుంది, ఆ విషయ అత్యావశ్యకతను అది సూచిస్తుంది. అయితే ఈ నెల 18న దేశ ప్రజలను ఉద్దేశించి ప్రధాని మోదీ చేసిన ప్రసంగానికి అటువంటి ప్రాధాన్యమేదీ లేదు. భారత జాతీయ పతాకం వెనుక ఉండగా వెలువరించిన ప్రసంగంలో మహిళా రిజర్వేషన్‌ను ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆయన ఆరోపించారు. నిజానికి డీలిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన)తో మహిళలకు మరిన్ని సీట్లు కేటాయించే అంశంతో ముడిపెట్టిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు, 2026 పార్లమెంటు ఆమోదం పొందలేకపోయింది. చట్టసభలలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంపొందించే ప్రయత్నంలో తమ ప్రభుత్వం విఫలమయినందుకు భారత మహిళలకు ఆయన క్షమాపణలు చెప్పారు. ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఆ ప్రసంగం చేయడం ఒక అసాధారణమైన విషయం. రెండు కీలక రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు జరగనుండగా ఆయన ఆ ప్రసంగం చేశారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రధానమంత్రిగా ఆయన ఆ ప్రసంగం చేయకూడదు. అయితే భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మోదీపై ఎలాంటి చర్య తీసుకోకపోగా నామమాత్రంగానైనా ఆక్షేపణ తెలుపలేదు. సరే, మోదీ ఆ ప్రసంగం చేయడం ద్వారా తాను నిర్వహిస్తున్న అత్యున్నత పదవి రాజకీయ హుందాను కళంకపరిచారు. ఎటువంటి వాదనలూ ఆయన ఆ ప్రసంగాన్ని చేయడాన్ని న్యాయసమ్మతం చేయలేవు. నరేంద్ర మోదీ చర్యలో రాజకీయ నైతికతను అలా ఉంచితే ఆయన ప్రసంగానికి దేశ పౌరుల ప్రతిస్పందన నాకు అమిత ఆసక్తి గొలుపుతోంది. దానిని నిశితంగా పరిశీలించవలసిన అవసరమున్నది. మన రాజ్యాంగంపై అవగాహన ఉన్న కొద్ది మంది పౌరులు, ప్రధానమంత్రిగా మోదీ ఆ ప్రసంగం చేయడాన్ని ఆక్షేపిస్తూ ఈసీఐకి లేఖలు రాశారు. సామాజిక మాధ్యమాలలో మోదీ చర్యపై ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. మోదీ ప్రసంగాన్ని తప్పుపట్టినవారు ఎంతో మంది లేరని చెప్పడం సత్యదూరమేమీ కాదు. ఆయన తన అభిప్రాయాన్ని ప్రజలకు నివేదించారని, ప్రధానమంత్రి కనుక ఆయన ఆ అధికార స్థానం నుంచి దేశ ప్రజలతో సంభాషించారని చాలా మంది భావించారు.



ప్రధానమంత్రిగా ఆయన ఆ ప్రసంగం చేయడం తప్పు అనే మౌలిక సత్యాన్ని దేశ పౌరులు గుర్తించలేదు. రాజకీయాల పట్ల మన నిబద్ధత, బాధ్యత గురించి ఇది ఏమి చెబుతుంది? అధికారంతో మన సంబంధాలు ఏమిటి అనేది ప్రస్తుత సందర్భంలో చాలా సముచితమైన ప్రశ్న అని నేను భావిస్తున్నాను. అధికారం ప్రజలపై, ముఖ్యంగా భారతీయులపై విద్దూరమైన ప్రభావాన్ని నెరపడం కద్దు. అధికారంలో ఉన్నవారికి విధేయులుగా ఉండేలా వ్యవహరించేలా మన సామాజిక వ్యవస్థ మనలను తీర్చిదిద్దుతోంది. పాలకులకు ప్రశ్నలు సంధించేవారు సైతం ఈ దాస్యతత్వాన్ని రక్త గతం చేసుకున్నవారే కావడం గమనార్హం. ప్రశ్నించడమనేది అధికారం ద్వారా నియంత్రితమవుతోంది. ఇప్పటికే అధికారంలో ఉన్న శ్రేణులు యథాతథంగా కొనసాగేలా మాత్రమే ఆ ప్రశ్నల తీరుతెన్నులు ఉండేలా అధికారంలో ఉన్నవారే నిర్దేశించడం జరుగుతోంది. మరింత స్పష్టంగా చెప్పాలంటే అధికారంలో ఉన్నవారికి ఇబ్బంది కలిగించే ప్రశ్నలు వేసేందుకు అనుమమతించరు. ప్రస్తుత అధికార అసమతౌల్యతలు మరింత దృఢమయ్యేలా మాత్రమే ప్రశ్నించే వైఖరులు ఉండితీరాలి. అసలు అధికారంలో ఉన్నవారి చర్యలు, నిర్ణయాలను నిశితంగా ప్రశ్నించాలన్న ఆలోచనే చాలా మందికి ఉండదు. ప్రశ్నించినా సహేతుకమైన, సబబైన సమాధానాలను వారు డిమాండ్ చేయరు. ఒకరి అదుపాజ్ఞలలో ఉండడం, చెప్పింది చేయడమే చాలా సహజ విషయంగా మన సమాజంలో పరిగణన పొందుతోంది. తమిళ మహాకవి సుబ్రమణ్య భారతి ఈ మనోవైఖరిని ఆక్షేపించారు. 'బానిసత్వంలోనే ఉండిపోవాలనే ఆరాటానికి మనం ఎప్పుడు స్వస్తి చెప్పుతాం?' అని ఆయన ప్రశ్నించారు. వలస పాలన కాలంలో ఆయన ఈ ప్రశ్న వేసినప్పటికీ, ఇప్పటికీ ఎంతో ఉపయుక్తత ఉన్న విషయమది. ఎందుకని? మానసిక దాస్యం అనేది మనలో ఇప్పటికీ నిండుగా ఉన్నది. ఈ కారణంగానే మనం మన నాయకులకు గుడ్డి విధేయత చూపుతున్నాం. ఏకీభవించనప్పుడు మౌనంగా ఉండిపోతున్నాం! ఇది మనకు తాతల తరం నుంచి వస్తున్న అలవాటు. దాన్ని కొనసాగించడమే సుఖప్రదంగా మనకు కనిపిస్తోంది. నిచ్చెనమెట్ల కుల వ్యవస్థ భూస్వామ్య, పితృస్వామ్య భావజాలాలు ఈ మానసిక దాస్యాన్ని మరింతగా దృఢతరం చేస్తున్నాయనేది ఒక నిష్ఠుర సత్యం. సరే, ప్రధాని మోదీ రాజ్యాంగ నైతికతకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు అనేది విద్యాధికులు మాత్రమే పట్టించుకునే సమస్య అని, సామాన్యులు ఎవరూ తమ నాయకులు రాజకీయ మర్యాదలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని లక్ష్యపెట్టరనే వాదన ఒకటి గట్టిగా ఉన్నది. ఇది ప్రమాదకరమైన వాదన. దీని ప్రకారం పేదలు, అణగారిన వర్గాలవారు రాజకీయ ఔచిత్యాన్ని పట్టించుకోరని, రాజకీయాల గురించి వివేకశీలంగా ఆలోచించగల సామర్థ్యం వారికి లేదని భావించవలసి వస్తుంది. ఇదెంతవరకు నిజం మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి వర్గాలు జీవన సౌఖ్యాల గురించే ఎక్కువగా ఆలోచించడం పరిపాటి. పేద ప్రజల ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. వారు కేవలం ఉపాధి, తిండి, గూడు గురించి మాత్రమే ఆందోళనపడరు. జీవన యాతనలకు కేవలం ఆర్థిక ఉపశమనానికి పరిమితం కాని సంపూర్ణ స్వేచ్ఛ గురించి వారు కలలుగంటారు. స్వయంప్రతిపత్తితో తమ జీవితాలను తామే నిర్ణయించుకోగల సామర్థ్యం కోసం ఆరాటమే వారి స్వేచ్ఛా స్వప్నం. పరిపూర్ణ స్వేచ్ఛకై తమ ఆరాటాన్ని ఆంగ్ల విద్యావంతుల వలే వారు స్పష్టంగా వ్యక్తీకరించలేక పోవచ్చు గానీ, ఆ సమగ్ర స్వేచ్ఛను ఆ విద్యాధికులు అర్థం చేసుకోలేని రీతుల్లో వారు అవగాహన చేసుకుంటారు. అంతేగాదు, స్వేచ్ఛను సమకూర్చుకునేందుకు పేదలు చూపే చొరవ శక్తిమంతమైనది. మధ్యతరగతి, ఉన్నత మధ్యతరగతి ప్రజల ఉత్సుకత కంటే అది చాలా బలీయమైనది. ఇదిగో, ఈ కారణంగానే అధికారంలో ఉన్నవారు ఆ పరిపూర్ణ స్వేచ్ఛా స్వాప్నికులను, అంటే పేదలను సదా తమ నియంత్రణలో ఉంచుకునేందుకు తాము చేయగలిగినదంతా చేస్తుంటారు.. మరీ ముఖ్యంగా తాము అనుమతించిన ఆలోచనా రీతులకు భిన్నమైన సరళిలో పేదల ఆలోచనలు సాగేందుకు ససేమిరా అంగీకరించరు. అణగారిన వర్గాల వారికి అధికారం కొరవడడానికి కారణమేమిటి? స్వేచ్ఛ కోసం వారు చేస్తున్న పోరాటాన్ని అమల్లో ఉన్న సామాజిక సంప్రదాయాలు, రాజకీయ ఆధిపత్యాలు అపరిమితంగా కష్టతరం చేయడమే కాదూ ప్రభుత్వాలకు కఠినమైన ప్రశ్నలు సంధించడంలో వైఫల్యానికి నిజమైన బాధ్యులు సామాజికంగా విశేషాధికారాలు అనుభవిస్తున్న వారేనని నిక్కచ్చిగా చెప్పితీరాలి. జీవన సౌఖ్యాలు నిరంతరం అందుబాటులో ఉన్న సామాజిక శ్రేణులివి. తాత, ముత్తాతల కాలం నుంచీ జీవితం ఒక పండుగలా గడుస్తుండడంతో అధికారంలో ఉన్న వారి పట్ల విధేయతతో వ్యవహరించడం ఈ సామాజిక వర్గాలకు ఒక స్వతస్సిద్ధ లక్షణంగా మారింది. సమాజంలో అట్టడుగున ఉన్నవారితో పోల్చి చూసినప్పుడు ఈ సామాజిక వర్గాలలో చాలా మంది జీవన సౌఖ్యాలకు నోచుకుంటున్నవారే. వారి ఆర్థిక బలిమి కంటే సామాజిక ప్రభావప్రాబల్యాలు చాలా చాలా అధికం. కనుకనే జీవన మనుగడకు ముఖ్యమైన స్వేచ్ఛను వారు లక్ష్యపెట్టరు. కేవలం ఆర్థికాభ్యుదయం పరంగానే 'స్వేచ్ఛ' గురించి వివేచిస్తారు. ఆ సమున్నత ఆదర్శాన్ని ఆర్థిక ఉన్నతి కోసం ఉపయోగించుకుంటారు. సామాజిక పురోగతి, రాజకీయ ప్రగతి, సృజనాత్మకత పరంగా స్వేచ్ఛను అర్థం చేసుకోవడం సామాజిక విశేషాధికారాలతో అలరారుతున్న వారికి దాదాపుగా అసాధ్యమైపోతోంది. శక్తిమంతమైన సామాజిక వర్గాలు తమ ఆర్థిక బలిమికి మరింతగా దోహదం చేసే విద్యా నమూనాలను రూపొందించి అమలుపరుస్తూ లబ్ధి పొందుతున్నాయి. సమస్త సామాజిక వ్యవస్థలు, నిర్మాణాలను ప్రభావితం చేయగల సామర్థ్యం ఈ కులీన వర్గాలకు ఉన్నందున వారి జీవన స్థితిగతులు సమాజంలోని సమస్త శ్రేణులకు ఆకాంక్షాత్మకమయ్యాయి. ఈ పరిస్థితిలో మోదీ రాజకీయ ప్రవర్తనాసరళి మన మనసులను గాయపరిచేదిగా, మన అవగాహనను వక్రీకరించేదిగా, మన అభిప్రాయాలను ప్రభావితం చేసేదిగా ఉంటోంది. మరీ ముఖ్యంగా రాజకీయ నైతికతను అసంగతం చేస్తోంది. సామాజిక అంతరాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలూ కలిసికట్టుగా ప్రభుత్వానికి ఇబ్బందికరమైన ప్రశ్నలు సంధించాలి, ప్రజాప్రతినిధులను జవాబుదారీగా ఉంచాలి; రాజకీయ ప్రవర్తనా రీతులు అత్యున్నత ప్రమాణాలకు అనుగుణంగా ఉండితీరాలని డిమాండ్ చేయాలి.

# నుంచి ఎల్ఆర్ఎస్‌పై 25 శాతం రాయితీ

**జూలై 31 వరకు మూడు నెలలు కొనసాగింపు**

హైదరాబాద్, ఏప్రిల్ 29 పల్లె వెలుగు



అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరోసారి ఎల్ఆర్ఎస్ రాయితీ ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరోసారి ఎల్ఆర్ఎస్ రాయితీ ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులపై 25 శాతం రాయితీని మే 1 నుంచి అమలు చేస్తూ బుధవారం జీవో 131 విడుదల చేసింది. ఈ రాయితీ అవకాశం జూలై 31 వరకు మూడు నెలలపాటు ఉంటుందని పేర్కొంది. దీనివల్ల పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు వేగంగా పరిష్కారం అయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అన్ని మున్సిపాలిటీలు, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పంచాయతీరాజ్ శాఖలు ఈ ఉత్తర్వులను అమలు చేయాలని ఆదేశించింది. గత ఏడాది ఫిబ్రవరి 20న ఎల్ఆర్ఎస్ రాయితీ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిన విషయం తెలిసిందే. రాష్ట్ర వ్యాప్తంగా ఎల్ఆర్ఎస్ కోసం 26 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. జలాశయాలు, ప్రభుత్వ భూముల్లో ఉన్న వెంచర్లకు సంబంధించి సుమారు 6 లక్షల దరఖాస్తులను మినహాయించి.. 20 లక్షల దరఖాస్తుదారులకు ఫీజు చెల్లించాలని నోటీసులు పంపింది. అయితే, నాలుగు నెలల పాటు అవకాశం ఇచ్చినా 6 లక్షల మందే ఫీజు చెల్లించారు. గతంలో ఫీజు చెల్లించిన వారిలో 70 శాతం మందికి ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఇంకా మిగిలిపోయిన 14 లక్షల మంది దరఖాస్తుదారులు ఫీజు రాయితీ కావాలని కోరడంతో, ప్రభుత్వం రెండోసారి ఫీజు మినహాయింపు ఉత్తర్వులు ఇచ్చింది.

# కేంద్రం మెచ్చిన 'పంచాయతీ'

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29



తెలంగాణ పల్లెలు ప్రగతి పథంలో దూసుకెళుతున్నాయి. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ తాజాగా విడుదల చేసిన 'పంచాయతీ అభివృద్ధి సూచీ ...పీఏఐ సూచీలో రాష్ట్రానికి రెండో స్థానం.. 624 పంచాయతీలకు 'ఏ' గ్రేడ్.. 100 శాతం డేటా నమోదు పరిపాలన, పారదర్శకతలోనూ ఆదర్శంగా మన గ్రామాలు వేములపల్లి నుంచి ఫసల్వాది దాకా అద్భుత ప్రగతి మహిళా సాధికారతకు నిదర్శనంగా ఫసల్వాది పంచాయతీ పీఏఐ 2.0 నివేదికలో 9 అంశాల్లో రాష్ట్ర పంచాయతీల పరుగులు తెలంగాణ పల్లెలు ప్రగతి పథంలో దూసుకెళుతున్నాయి. కేంద్ర పంచాయతీరాజ్ శాఖ తాజాగా విడుదల చేసిన 'పంచాయతీ అభివృద్ధి సూచీ (పీఏఐ)' 2.0 (2023–24)లో రాష్ట్రం అగ్రశ్రేణిలో నిలిచింది. పారదర్శకత, జవాబుదారీతనంలో దేశానికే దిక్సూచిగా నిలిచింది. గ్రామాల అభివృద్ధిలోనూ ఎవరూ సాటిలేరని చాటింది. రాష్ట్రంలోని మొత్తం 12,556 గ్రామ పంచాయతీలు వివరాలను నమోదు చేసి ఆదర్శంగా నిలిచింది. అత్యుత్తమ గ్రేడింగ్ సాధించిన జాబితాలోనూ దేశంలో తెలంగాణ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది. 'ఏ' గ్రేడ్‌లో తెలంగాణ హవా..తాజా పీఏఐ 2.0 స్కోర్ ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న పంచాయతీలను కేంద్రం ఏ+, ఏ, బీ, సీ, డీ గ్రేడ్‌లుగా వర్గీకరించింది. దేశవ్యాప్తంగా ఒక్క పంచాయతీ కూడా ఓవరాల్‌గా 'ఏ+' (90కి పైగా స్కోర్) గ్రేడ్‌లో నిలవలేదు. తర్వాత 'ఏ' గ్రేడ్(75 నుంచి 90 స్కోర్)లో దేశవ్యాప్తంగా 3,635 పంచాయతీలు నిలవగా.. అందులో 624 పంచాయతీలు తెలంగాణవే. 943 పంచాయతీలతో త్రిపుర అగ్రస్థానంలో ఉండగా, తెలంగాణ రెండో స్థానాన్ని దక్కించుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో ఏపీ (591), ఒడిశా (555) నిలిచాయి. ఇక రాష్ట్ర పంచాయతీల్లో అత్యధికంగా 10,056 పంచాయతీలు 'బీ' గ్రేడ్‌లో, 1,853 పంచాయతీలు 'సీ' గ్రేడ్‌లో, 23 పంచాయతీలు 'డీ' గ్రేడ్‌లో నిలిచాయి. పలు విభాగాల్లో అత్యుత్తమ గ్రేడ్‌లు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పంచాయతీల పనితీరును మొత్తం 9 ఇతివృత్తాల (థీమ్స్) ఆధారంగా అంచనా వేశారు. అందులో పలు కేటగిరీల్లో రాష్ట్ర పంచాయతీలు కొన్ని 'ఏ+(అచీవర్)' గ్రేడ్‌ను సాధించాయి. పేదరిక రహిత, మెరుగైన జీవనోపాధి పంచాయతీ: నల్గొండ జిల్లా వేములపల్లి బ్లాక్ రావులపెంట (97.50 స్కోర్). ఆరోగ్యకరమైన పంచాయతీ: నిర్మల్ జిల్లా కుంటాల బ్లాక్ వెంకూర్ (91.33 స్కోర్). బాలల స్నేహపూర్వక పంచాయతీ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ బ్లాక్ వెంకటంపల్లి (96.67 స్కోర్). నీటి సమృద్ధి గల పంచాయతీ: వరంగల్ జిల్లా నర్సంపేట బ్లాక్ పాత మఖ్దూంపురం(95.00 స్కోర్). పరిశుభ్రమైన, పచ్చని పంచాయతీ: వరంగల్ జిల్లా దుగ్గొండి బ్లాక్ నారాయణ తండా (95.71 స్కోర్). మౌలిక సదుపాయాలతో స్వయం సమృద్ధి గల పంచాయతీ: హనుమకొండ జిల్లా ఐనవోలు బ్లాక్ ఉడుతగూడెం (92.50 స్కోర్). సుపరిపాలన గల పంచాయతీ: వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి బ్లాక్ మోతుకుపల్లె (90.42 స్కోర్). మహిళాస్నేహపూర్వక పంచాయతీ: సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి బ్లాక్ ఫసల్వాది (93.24 స్కోర్). సామాజిక న్యాయం, భద్రత గల పంచాయతీ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ బ్లాక్ వెంకటంపల్లి (88.82 స్కోర్–ఏ గ్రేడ్). గ్రామీణ ప్రాంతాల్లో 2030 నాటికి సుస్థిరాభివృద్ధి సాధించేందుకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ పీఏఐ ఫ్రేమ్‌వర్క్‌ను తీసుకొచ్చింది. పారిశుధ్యం, ఆరోగ్యం, పరిపాలన, మహిళా సాధికారత, మౌలిక సదుపాయాలు, పర్యావరణ సుస్థిరత వంటి కీలక రంగాల్లో పంచాయతీల పనితీరును ఇది అంచనా వేస్తుంది. పలు విభాగాల్లో అత్యుత్తమ గ్రేడ్‌లు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పంచాయతీల పనితీరును మొత్తం 9 ఇతివృత్తాల (థీమ్స్) ఆధారంగా అంచనా వేశారు. అందులో పలు కేటగిరీల్లో రాష్ట్ర పంచాయతీలు కొన్ని 'ఏ+(అచీవర్)' గ్రేడ్‌ను సాధించాయి. పేదరిక రహిత, మెరుగైన జీవనోపాధి పంచాయతీ: నల్గొండ జిల్లా వేములపల్లి బ్లాక్ రావులపెంట (97.50 స్కోర్). ఆరోగ్యకరమైన పంచాయతీ: నిర్మల్ జిల్లా కుంటాల బ్లాక్ వెంకూర్ (91.33 స్కోర్). బాలల స్నేహపూర్వక పంచాయతీ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ బ్లాక్ వెంకటంపల్లి (96.67 స్కోర్). నీటి సమృద్ధి గల పంచాయతీ: వరంగల్ జిల్లా నర్సంపేట బ్లాక్ పాత మఖ్దూంపురం(95.00 స్కోర్). పరిశుభ్రమైన, పచ్చని పంచాయతీపలు విభాగాల్లో అత్యుత్తమ గ్రేడ్‌లు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పంచాయతీల పనితీరును మొత్తం 9 ఇతివృత్తాల (థీమ్స్) ఆధారంగా అంచనా వేశారు. అందులో పలు కేటగిరీల్లో రాష్ట్ర పంచాయతీలు కొన్ని 'ఏ+(అచీవర్)' గ్రేడ్‌ను సాధించాయి. పేదరిక రహిత, మెరుగైన జీవనోపాధి పంచాయతీ: నల్గొండ జిల్లా వేములపల్లి బ్లాక్ రావులపెంట (97.50 స్కోర్). ఆరోగ్యకరమైన పంచాయతీ: నిర్మల్ జిల్లా కుంటాల బ్లాక్ వెంకూర్ (91.33 స్కోర్). బాలల స్నేహపూర్వక పంచాయతీ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ బ్లాక్ వెంకటంపల్లి (96.67 స్కోర్). నీటి సమృద్ధి గల పంచాయతీ: వరంగల్ జిల్లా నర్సంపేట బ్లాక్ పాత మఖ్దూంపురం(95.00 స్కోర్). పరిశుభ్రమైన, పచ్చని పంచాయతీపలు విభాగాల్లో అత్యుత్తమ గ్రేడ్‌లు ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా పంచాయతీల పనితీరును మొత్తం 9 ఇతివృత్తాల (థీమ్స్) ఆధారంగా అంచనా వేశారు. అందులో పలు కేటగిరీల్లో రాష్ట్ర పంచాయతీలు కొన్ని 'ఏ+(అచీవర్)' గ్రేడ్‌ను సాధించాయి. పేదరిక రహిత, మెరుగైన జీవనోపాధి పంచాయతీ: నల్గొండ జిల్లా వేములపల్లి బ్లాక్ రావులపెంట (97.50 స్కోర్). ఆరోగ్యకరమైన పంచాయతీ: నిర్మల్ జిల్లా కుంటాల బ్లాక్ వెంకూర్ (91.33 స్కోర్). బాలల స్నేహపూర్వక పంచాయతీ: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ బ్లాక్ వెంకటంపల్లి (96.67 స్కోర్). నీటి సమృద్ధి గల పంచాయతీ: వరంగల్ జిల్లా నర్సంపేట బ్లాక్ పాత మఖ్దూంపురం(95.00 స్కోర్). పరిశుభ్రమైన, పచ్చని పంచాయతీ గతంలో విడుదల చేసిన పీఏఐ 1.0లో 516 ఇండికేటర్లు ఉండగా.. పీఏఐ 2.0లో సులభతరం చేస్తూ 150 ఇండికేటర్లకు కుదించారు. రాష్ట్ర టాపర్‌గా విట్టునాయక్ తండా..రాష్ట్రంలోని 31 జిల్లాలు, 553 బ్లాకుల పరిధిలోని 12,556 గ్రామ పంచాయతీలు తమ వివరాలను కేంద్రానికి సమర్పించాయి. అందులో సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి బ్లాక్ పరిధిలోని విట్టునాయక్ తండా 86.41 పాయింట్లతో రాష్ట్రంలో టాప్‌లో నిలిచింది.

# మోదీదే ఈ శతాబ్ది



‘ఈ శతాబ్దం నాది’... అని కలం చేతబట్టి మరీ గర్జించాడు మహాకవి శ్రీశ్రీ! సాహిత్య రంగంలో తనకు ఎదురులేదన్న ఆత్మవిశ్వాసంతో ఆయన ఈ సవాలు విసిరారు. ఈ మాటల్లో అతిశయోక్తికానీ, అహంకారం కానీ లేదని ఆయనను బాగా ఎరిగినవారు. ‘ఈ శతాబ్దం నాది’... అని కలం చేతబట్టి మరీ గర్జించాడు మహాకవి శ్రీశ్రీ! సాహిత్య రంగంలో తనకు ఎదురులేదన్న ఆత్మవిశ్వాసంతో ఆయన ఈ సవాలు విసిరారు. ఈ మాటల్లో అతిశయోక్తికానీ, అహంకారం కానీ లేదని ఆయనను బాగా ఎరిగినవారు చెప్పేవారు. ఐదు దశాబ్దాల క్రితం శ్రీశ్రీ విసిరిన సవాలు ఇది! మళ్లీ ఇంత కాలానికి ‘ఈ శతాబ్దం నాది’ అని రాజకీయ రంగంలో మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సవాలు విసురుతున్నారు. తనను కలిసిన రాజకీయ ప్రముఖుల వద్ద ప్రధాని ఈ మాటలు అన్నారట! మీ వంటి రాజకీయ నాయకులు మరో యాభై ఏళ్ల వరకు కనిపించరని తనను కలసిన ఒక ముఖ్యుడు అన్నప్పుడు ‘పచ్చాస్ సాల్ నహీ... సౌ సాల్ తక్’ అంటే, యాభై ఏళ్లు కాదు, వందేళ్ల వరకూ నా లాంటి వాడిని చూడరు అని ప్రధాని మోదీ అన్నారట. దేశ రాజకీయాల్లో తనకు ఉన్న పట్టు గురించి చెప్పడానికి ఆయన ఈ మాట అని ఉంటారు. ఈ మాటల్లో అతిశయోక్తి ఉందో లేదో తెలియదు. నిండైన ఆత్మవిశ్వాసంతో నరేంద్ర మోదీ ఈ మాట అని ఉంటారు. ఎందుకంటే, వర్తమాన రాజకీయాలలో ఆయనను ఢీకొనగల నాయకుడు కనిపించడం లేదు. రాజకీయాల్లో తన ప్రభావం వందేళ్లపాటు ఉంటుందని చెప్పడానికి మాత్రమే ఆయన పరిమితం కావడం లేదు. అందుకు అనుగుణంగా చర్యలు కూడా తీసుకుంటున్నారు. కార్యాచరణ రూపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో రాజకీయాలలో అనేక వ్యూహాత్మక మార్పులకు ప్రధాని మోదీ శ్రీకారం చుట్టబోతున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఆయన... మరో రెండు పర్యాయాలు ప్రధానమంత్రిగా ఉండాలని కూడా కోరుకుంటున్నారట! ప్రస్తుతం మోదీ వయసు 75 ఏళ్లకు పైబడింది. మరో రెండు పర్యాయాలు అంటే ఆయన వయసు 90 ఏళ్లకు చేరుకుంటుంది. దేశాన్ని సుదీర్ఘ కాలంపాటు పాలించిన ప్రధానమంత్రిగా చరిత్రలో నిలిచిపోవాలన్నది ఆయన అభిలాష అయివుండవచ్చు. ఆయన ఆకాంక్ష నెరవేరుతుందో లేదో ఇప్పుడే చెప్పలేంగానీ రాజకీయాలలో తనకు ఎదురులేకుండా చేసుకోవడానికి వీలుగా మాత్రం ప్రధానమంత్రి అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారు. ఇందులో భాగంగా ఎప్పటి నుంచో చర్చలో ఉన్న జమిలి ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేస్తున్నారు. 2029లో పార్లమెంటుతోపాటు వీలైనన్ని రాష్ట్రాల శాసనసభలకూ ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదాహరణకు తెలంగాణ విషయమే తీసుకుందాం! తెలంగాణ శాసనసభకు గడువు 2028 డిసెంబరుతో ముగుస్తుంది. అయితే, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాన్ని మరో ఆరు నెలలు పొడిగించి 2029లో ఎన్నికలు నిర్వహించేలా చట్ట సవరణ చేస్తారు. బహుశా ఈ విషయం తెలిసినట్టుగా ఉంది, అందుకే తాను ఆరు నెలలు అదనంగా ముఖ్యమంత్రిగా కొనసాగుతానని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆ మధ్య అన్నారు. తమిళనాడు శాసనసభకు వచ్చే నెల ఎన్నికలు జరగబోతున్నాయి. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టబోతున్న చర్యలలో భాగంగా మూడేళ్ల కాలాన్ని పూర్తి చేసుకొనే తమిళనాడు వంటి రాష్ట్రాల శాసనసభలకు గడువు ముగియకపోయినా 2029లోనే ఎన్నికలు జరుపుతారు. మొత్తం మీద దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభలకు 2034లోగా జమిలి ఎన్నికలు నిర్వహించే విధంగా చట్టంలో మార్పులు చేయబోతున్నారు. జమిలి ఎన్నికల కోసం ప్రధాని మోదీ ఎందుకు ఇంతగా పట్టుపడుతున్నారంటే, కారణం లేకపోలేదు. పార్లమెంటుకు జరిగే ఎన్నికల్లో జాతీయ పార్టీలకు కొన్ని అనుకూలతలు ఉంటాయి. ఓటర్లు జాతీయ పార్టీల వైపు కొంత మొగ్గ చూపుతారు. తెలంగాణ విషయమే తీసుకుందాం! ఈ అనుకూలతలను దృష్టిలో పెట్టుకొనే ప్రాంతీయ పార్టీగా ఉన్న తమకు నష్టం జరగకూడదన్న ఉద్దేశంతో 2019లో జరగవలసిన అసెంబ్లీ ఎన్నికలను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరు నెలలు ముందుకు జరిపించుకున్నారు. ఫలితంగా 2018లోనే అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. జాతీయ స్థాయి ఎన్నికల్లో జాతీయ పార్టీలకు తప్పనిసరిగా అనుకూలతలు ఉంటాయని చెప్పడానికి 2024లో తెలంగాణలో జరిగిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ఆరు నెలల ముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రధాన ప్రతిపక్షంగా అవతరించగా, బీజేపీకి ఎనిమిది అసెంబ్లీ స్థానాలే లభించాయి. అదే పార్టీ ఆరు నెలల తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఎనిమిది స్థానాలు గెలుచుకోగలిగింది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు ఒక్క సీటు కూడా రాలేదు. దీన్నిబట్టి 2029లో జమిలి ఎన్నికలు జరిపితే ప్రధాన పోటీ కాంగ్రెస్‌బీజేపీ మధ్యే కేంద్రీకృతమయ్యే అవకాశముంది. ప్రజలు గంపగుత్తగా మొగ్గ చూపితే తప్ప బీఆర్ఎస్ జాతీయ పార్టీలను ఎదుర్కొనే పరిస్థితి ఉండకపోవచ్చు. బహుశా ఈ కారణంగానే తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చి తమది జాతీయ పార్టీ అని కేసీఆర్ ప్రకటించి ఉండవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అంతరంగం ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకం. దేశంలో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉండకూడదని, జాతీయ పార్టీలు మాత్రమే ఉండాలని మోదీ తలపోస్తుంటారట! ఈ నేపథ్యంలోనే, ‘జమిలి ఎన్నికలకు సహకరించండి, మరో రెండు పర్యాయాలు నేనే ప్రధానమంత్రిగా ఉంటా. ఆ తర్వాత కాలం కలసి వస్తే కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చు, బీజేపీకాంగ్రెస్ పార్టీలు మాత్రమే మిగులుతాయి’ అని ప్రధానమంత్రి తనను కలసిన కాంగ్రెస్ ముఖ్యుల వద్ద కూడా అన్నారట.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సర్కార్ కుట్ర

**హైదరాబాద్, ఏప్రిల్ 29**

రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఏళ్లుగా ఉచితంగా ఉన్నత విద్యను అందుకుంటున్న లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల కలలు, భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి...తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ద్వారా ఏళ్లుగా ఉచితంగా ఉన్నత విద్యను అందుకుంటున్న లక్షలాది మంది నిరుపేద విద్యార్థుల కలలు, భవిష్యత్తు ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారాయి. ఈ పథకాన్ని ఖూనీ చేసే కుట్రలో భాగంగా పాలకులు పేద విద్యార్థులకు అందాల్సిన ఫీజుల బకాయిలను ఎగ్గొట్టి విద్యకు దూరం చేస్తున్నారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానమే ప్రభుత్వంపై నమ్మకం లేక విద్యాసంస్థలు ఫీజులు వసూలు చేసుకోవచ్చని, ప్రభుత్వం చెల్లిస్తే విద్యార్థులకు తిరిగి చెల్లించాలని తీర్పునిచ్చిందంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు పేద విద్యార్థులకు ఉన్నత విద్యను చేరువ చేసిన ‘ఫీజు రీయింబర్స్‌మెంట్’, ‘స్కాలర్‌షిప్’ పథకం ప్రస్తుతం మనుగడ కోసం పోరాడుతోంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని క్రమంగా నిర్వీర్యం చేసేందుకు ఒక భారీ కుట్రకు తెరలేపింది. 2008లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభమైన ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపింది. ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ, లా వంటి ఖరీదైన చదువులు పేదలకు అందని ద్రాక్షలా ఉన్న సమయంలో, ఈ పథకం అండగా నిలిచి వారిని గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దింది. కానీ, నేడు అదే పథకానికి గ్రహణం పట్టింది. ఉన్నత విద్యపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం పేరుకుపోయిన బకాయిలు. గత నాలుగేళ్లుగా పాలక వర్గాల ఉదాసీనత వల్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అక్షరాలా రూ.పదివేల కోట్లకు చేరుకున్నాయి. ఈ బకాయిల వల్ల అటు విద్యార్థులు, ఇటు విద్యా సంస్థలు పతనావస్థకు చేరుకున్నాయి. నిధుల కొరతతో కాలేజీలు మూతపడే దుస్థితి. ఫలితంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఫీజులు చెల్లించలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది విద్యార్థుల విద్యా అవసరాల కోసం ప్రతి ఏడాది



సుమారు 2,500 కోట్లు అవసరం. ప్రస్తుత ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తున్న నిధులకు, అవసరానికి పొంతనే లేదు. కాంట్రాక్టర్లకు వేల కోట్లు ధారాదత్తం చేస్తున్న ప్రభుత్వం, పేదల చదువు కోసం నిధులు లేవని చెప్పడం హాస్యాస్పదం. సుమారు 18 ఏళ్లుగా విజయవంతంగా నడుస్తున్న ఈ పథకాన్ని రాజ్యాంగ విరుద్ధమని కొందరు ఇప్పుడు కోర్టులో సవాలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రభుత్వం ఈ పథకం నుంచి తప్పుకోవడానికి తెరవెనుక నుంచి ఈ న్యాయపరమైన చిక్కులను ప్రోత్సహిస్తోందని విద్యార్థి లోకం భావిస్తోంది. ఇందుకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన విద్యాకమిషన్ నివేదిక సైతం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తేయాలనే భావన కలిగించేలా సిఫార్సులు చేయటమే. ఫీజు బకాయిలు ఉన్నాయనే సాకుతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వడం లేదు. దీంతో చదువు పూర్తయినవారు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు, పై చదువులకు వెళ్లలేకపోతున్నారు. మధ్యలోనే ఫీజులు కట్టాలని యాజమాన్యాలు ఒత్తిడి చేయడంతో, ఆర్థిక స్తోమత లేని వందలాది మంది విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోంది. కాలేజీలకు నిధులు రాకపోవడంతో అధ్యాపకులకు జీతాలు చెల్లించడం లేదు. ఇది విద్యా నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది కేవలం ఒక ఆర్థిక లావాదేవీ కాదు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన సామాజిక హామీ. 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును బలిపీఠంపై పెట్టి, ప్రభుత్వం ఈ పథకాన్ని ఒక ‘ఉచితం’గానో లేదా ‘భారం’గానో భావించడం సరికాదు. పేరుకుపోయిన రూ.పదివేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. ఇందుకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన విద్యాకమిషన్ నివేదిక సైతం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తేయాలనే భావన కలిగించేలా సిఫార్సులు చేయటమే. ఫీజు బకాయిలు ఉన్నాయనే సాకుతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వడం లేదు. దీంతో చదువు పూర్తయినవారు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు, పై చదువులకు వెళ్లలేకపోతున్నారు. మధ్యలోనే ఫీజులు కట్టాలని యాజమాన్యాలు ఒత్తిడి చేయడంతో, ఆర్థిక స్తోమత లేని వందలాది మంది విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోంది. కాలేజీలకు నిధులు రాకపోవడంతో అధ్యాపకులకు జీతాలు చెల్లించడం లేదు. ఇది విద్యా నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది కేవలం ఒక ఆర్థిక లావాదేవీ కాదు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన సామాజిక హామీ.లక్షల మంది ఇందుకు కారణం రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన విద్యాకమిషన్ నివేదిక సైతం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ఎత్తేయాలనే భావన కలిగించేలా సిఫార్సులు చేయటమే. ఫీజు బకాయిలు ఉన్నాయనే సాకుతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వడం లేదు. దీంతో చదువు పూర్తయినవారు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు, పై చదువులకు వెళ్లలేకపోతున్నారు. మధ్యలోనే ఫీజులు కట్టాలని యాజమాన్యాలు ఒత్తిడి చేయడంతో, ఆర్థిక స్తోమత లేని వందలాది మంది విద్యార్థులు చదువు మానేయాల్సి వస్తోంది. కాలేజీలకు నిధులు రాకపోవడంతో అధ్యాపకులకు జీతాలు చెల్లించడం లేదు. ఇది విద్యా నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది కేవలం ఒక ఆర్థిక లావాదేవీ కాదు. ప్రభుత్వం పేదలకు ఇచ్చిన సామాజిక హామీ. లక్షల మంది స్కాలర్‌షిప్ నిధులను ప్రతి నెలా జాప్యం లేకుండా విడుదల చేసేందుకు ‘గ్రీన్ ఛానల్’ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ఇంజనీరింగ్ కాలేజీల్లో పెంచిన 3035 శాతం ఫీజులను ప్రభుత్వం భరించాలి లేదా ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. సర్టిఫికెట్లు ఇవ్వని కాలేజీలపై చర్యలు తీసుకోవాలి.

# లిక్కర్ కుంభకోణం కేసులో -జయహో జితేంద్ర

**ఏప్రిల్ 29 పల్లె వెలుగు**

లిక్కర్ కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత ప్రభృతులు అప్పట్లో అరెస్టయి సుదీర్ఘంగా జైల్లో ఉండటం సంచలనం సృష్టించగా లిక్కర్ కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత ప్రభృతులు అప్పట్లో అరెస్టయి సుదీర్ఘంగా జైల్లో ఉండటం సంచలనం సృష్టించగా, ఇప్పుడా కేసులో కనీస ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేవని, ఊహాజనిత కథలతో కేసు కట్టారని నిందితులు అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు అంతకంటే సంచలనం కలిగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులను సీబీఐఈడీ కేసులతో వేధిస్తున్నారంటూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో వెలువడిన ఈ తీర్పు అనేక మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతోంది. చేయని నేరానికి తనను ఆరు నెలల పాటు జైల్లో నిర్బంధించి అవినీతిపరుడిగా ముద్ర వేశారని తీర్పు అనంతరం కేజ్రీవాల్ విలపించగా, ప్రాథమిక సాక్ష్యాలు కూడా లేకుండా కేసు కట్టిన సీబీఐకి చెందిన దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన విచారణ జరపాలని న్యాయాధికారి తన తీర్పులో పేర్కొనడం విశేషం. ఈ తీర్పుపై ఢిల్లీ హైకోర్టులో సీబీఐ అప్పీలు దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాలి. అయితే ఇలాంటి సంచలనతీర్పులు అప్పుడప్పుడూ రావడం మన దేశంలో న్యాయ వ్యవస్థ ఇంకా పటిష్ఠంగానే ఉందన్న అభిప్రాయం కలిగిస్తూ ఉంటుంది. తీర్పులో భాగంగా న్యాయాధికారి జితేంద్రసింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలు గత కొంత కాలంగా చేస్తున్న ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పును బట్టి దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థ సీబీఐ విశ్వసనీయత మసకబారుతోంది. రాజకీయ ప్రత్యర్థులను




లొంగదీసుకోవడానికి లేదా అణచివేయడానికి సీబీఐ లేదా ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను పాలకులు దుర్వినియోగం చేస్తున్నారన్న అభిప్రాయం దేశ ప్రజల్లో కొంత కాలంగా ఉంది. ఈ తీర్పుతో సదరు అభిప్రాయానికి బలం చేకూరుతోంది. లిక్కర్ కేసు కారణంగా ఢిల్లీలో తాము అధికారం కోల్పోయామని, దమ్ముంటే మళ్లీ ఎన్నికలు జరపాలని తీర్పు అనంతరం కేజ్రీవాల్ సవాలు చేశారు. అటువంటి సవాలు చేసే హక్కు ఆయనకు ఉంది. ఎందుకంటే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేతగా ఆయన ఈ కేసు కారణంగా ఎన్నో కోల్పోయారు.ఆకాశం కూలినా సరే న్యాయం జరగాలి అని న్యాయాధికారి జితేంద్రసింగ్ తన తీర్పులో భాగంగా వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు. న్యాయ వ్యవస్థకు కూడా అవినీతి చెద పట్టిందన్న అభిప్రాయం బలపడుతున్న వేళ ఇటువంటి తీర్పులు దేశ ప్రజల్లో నైరాశ్యాన్ని తొలగిస్తాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి కేంద్ర ప్రభుత్వ ఎన్‌సీఈఆర్‌టీ సంస్థ ఎనిమిదవ తరగతి సిలబస్‌లో ఏకంగా ఒక పాఠ్యాంశాన్ని చేర్చడం, దానిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడం, దరిమిలా సదరు పాఠ్యాంశాన్ని తొలగించడం ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోంది. ఏ ఉద్దేశంతో అటువంటి పాఠ్యాంశాన్ని రూపొందించారో తెలియదు. ఈ దేశంలో న్యాయ వ్యవస్థ మాత్రమే అవినీతిమయం అవుతున్నదా? కూలినా సరే న్యాయం జరగాలి అని న్యాయాధికారి జితేంద్రసింగ్ తన తీర్పులో భాగంగా వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు. న్యాయ వ్యవస్థకు కూడా అవినీతి చెద పట్టిందన్న అభిప్రాయం బలపడుతున్న వేళ ఇటువంటి తీర్పులు దేశ ప్రజల్లో నైరాశ్యాన్ని తొలగిస్తాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి కేంద్ర ప్రభుత్వ ఎన్‌సీఈఆర్‌టీ సంస్థ ఎనిమిదవ తరగతి సిలబస్‌లో ఏకంగా ఒక పాఠ్యాంశాన్ని చేర్చడం, దానిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడం, దరిమిలా సదరు పాఠ్యాంశాన్ని తొలగించడం ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోంది. ఏ ఉద్దేశంతో అటువంటి పాఠ్యాంశాన్ని మిగతా వ్యవస్థలు పవిత్రంగా ఉన్నాయా? రాజకీయ వ్యవస్థ మాటేమిటి? దర్యాప్తు సంస్థల్లో పనిచేస్తున్న అధికారుల అవినీతి కొత్త పుంతలు తొక్కుతోందని వార్తలు వస్తున్నాయి కదా? ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేస్తున్న కేసులు, వాటిపై వెలువడుతున్న తీర్పుల విశ్వసనీయతపై నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయి. మొత్తంగా చూస్తే అవినీతి మన ప్రజా జీవితంలో భాగంగా మారిపోయింది. ప్రజలు కూడా అవినీతిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. దీంతో నిజంగా అవినీతికి పాల్పడినవారు కూడా ఎదురుదాడికి దిగుతున్నారు. ఈ పరిస్థితులలో శుక్రవారం నాడు ఢిల్లీ లిక్కర్ కేసులో న్యాయాధికారి జితేంద్రసింగ్ వెలువరించిన తీర్పు కొత్త ఆశలు చిగురించేలా చేస్తోంది. అయితే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న కేజ్రీవాల్‌ను తాడూ బొంగరం లేని కేసులో అరెస్టు చేసి దాదాపు ఆరు నెలల పాటు జైల్లో ఎలా ఉంచగలిగారు? ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అంతకాలం జైల్లో నిర్బంధించడం ఏమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. దర్యాప్తు సంస్థలు ఎవరిపైన అయినా కేసులు కట్టగానే న్యాయస్థానాలు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం పరిపాటే.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com